ఈనాడు అనంతపురం

గురువారం 4 జనవరి 2018 | 16 పేజీలు

పద్ధతి పక్కనెట్టు..

పక్కాగా టెండరెట్టు!



- ర.భ. శాఖలో నయా రభస
- పనులు చేశాక తాపీగా టెండర్లు
- అంతా ముందస్తు వ్యూహమే
- కొంత కాలంగా ఇదే తంతు

ఈనాడు - అనంతపురం

రహదారులు భవనాల శాఖలో కొందరు ఇంజినీర్లు చెప్పినట్లే అంతా సాగుతోంది. వివిధ రహదారులు వేసేందుకు నిధులు మంజూరైనా సరే వారికి నచ్చినప్పుడే టెండర్లు పిలవడం, అవి ఎవరికి దక్కాలి అనేది ముందే మాట్లాడుకోవడం, అందుకు అనుగుణంగా కథ నడపటం కొంత కాలంగా నడుస్తోంది. అయితే... అసలు టెండర్లే పిలవకుండా ముందుగానే పనులు చేసేయడం, ఆ తర్వాత తాపీగా ఆయా పనులకు టెండర్లు పిలవడం వంటి చిత్రవిచిత్రాలు కూడా ఈ శాఖలో జరగడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా ఎటువంటి పనులకు అయినా ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలవాలి. టెండర్లలో తక్కువ మొత్తానికి టెండరు దాఖలు చేసిన వారికి పనులు అప్పగించాలి. ఆ గుత్తేదారుతో ఒప్పందం చేసుకొని సకాలంలో పనులు జరిగేలా చూసి, ఆ తర్వాత చెల్లింపులు జరపాలి. కానీ కొన్ని పనులను ముందుగానే చేసేయడం, ఆ తర్వాత టెండర్లు పిలవడం వంటి తంతు చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోక తప్పదు.

లేని భవనాలు కూలుస్తారట..

ర.భ.శ. అనంతపురం డివిజన్ ఇంజినీర్ల దోబూచులాటకు నిదర్శనంగా నిలుస్తోంది...

మిగతా 7లో



ఈ చిత్రంలో కనిపిస్తోంది... అనంతపురం నగరంలోని రాంనగర్ రైల్వే వంతెన పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు. కొద్ది నెలల కిందట ఇక్కడ మున్సిపల్ దుకాణాలు ఉండేవి. వంతెన నిర్మాణం, దానికి ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణం నేపథ్యంలో ఆ దుకాణాలను తొలగించారు. ఇదంతా దాదాపు ఏడెనిమిది నెలల కిందటే జరిగింది. ఇప్పుడు అక్కడ సిమెంట్ రహదారి, పక్కన డ్రైనేజీ కూడా వచ్చింది. ప్రస్తుతం ఈ రహదారి మీదుగా వాహనాల రాకపోకలు కూడా సాగుతున్నాయి. విచిత్రం ఏమంటే... వాటి తొలగింపునకు రహదారులు భవనాల శాఖ ఇంజినీర్లు మూడు నెలల కిందట టెండర్లు పిలిచి గుత్తేదారుకు పనులు అప్పగించారు.

ప్రజల వద్దకే పాలన!



జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే పాలనను తెచ్చి.. సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని మంత్రి దేవినేని ఉమ పేర్కొన్నారు. ధర్మవరం ఎమ్మెల్యే సూర్యనారాయణతో కలిసి ఆయన బుధవారం బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామసభలో పాల్గొని సంక్షేమ పథకాలను వివరించారు. - 3లో

ఎదురుదాడిపై నిరసన గళం!

- దాడుల నేపథ్యంలో ఒక్కటైన వ్యతిరేకులు
- జేసీ సోదరుల తీరుపై త్వరలో సీఎం చెంతకు

ఈనాడు, అనంతపురం

"జిల్లాలో అధికార తెదేపాకు చెందిన జేసీ సోదరుల తీరు ఇటీవల కాలంలో వివాదంగా మారుతోంది. ఒకరు నోటికి పని చెబితే.. మరొకరు నోటికి, చేతలకు పనిచెబుతూ సొంత పార్టీ వారిపైనా కక్ష సాధింపులకు దిగుతున్నారనే విమర్శలు ఎక్కువయ్యాయి. కొద్దిరోజులుగా జరుగుతున్న వరుస ఘటనలు వీటికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. తాజాగా జేసీ వర్గీయులు కొందరు తెదేపాకే చెందిన వారి రవాణా సంస్థ కార్యాలయంపైనా, వాహనాలపైనా దాడులు చేయడంతో వ్యతిరేకులు నిరసన గళం విప్పి ఏక తాటిపై నిలిచారు."

ఇటీవల అనంతపురం నగర పాలిక తీరుపై ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో మొదలైన దుమారం అంతా ఇంతా కాదు. ఆ తర్వాత సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్‌నే మరోసారి బలవంతంగా తాడిపత్రి పురపాలిక నుంచి సస్పెండ్ చేశారు. తాజాగా తెదేపాకే చెందిన ఓ కుటుంబం వారి రవాణా సంస్థపై దాడులు చేయడం వివాదంగా మారింది. అసలేం జరిగిందంటే.. తెదేపా నాయకుడు కాకర్ల రంగనాథ్ సోదరుడు (అన్నా లారీ ట్రాన్స్‌పోర్టు యజమాని) కాకర్ల చంద్రశేఖర్ రవాణా కార్యాలయంపై మంగళవారం రాత్రి జేసీ వర్గీయులు కొందరు దాడిచేసి సామగ్రి

మిగతా 2లో

వల్లకాడు..

వల్ల కాదు!

- ఆరడుగుల నేలకూ తప్పని తిప్పలు
- శ్మశాన వాటికల్లో వసతులలేమి
- నిధులున్నా స్థలాల ఎంపికలో నిర్లక్ష్యం
- శాఖల మధ్య కొరవడిన సమన్వయం



పెద్దపప్పూరు మండలంలో పునరావాస గ్రామమైన తబ్జులలో ఇటీవల నెలకొన్న పరిస్థితి ఇది. జలాశయ నిర్మాణంలో భాగంగా మరోచోట పునరావాసం పొందిన తబ్జుల, చిన్నయక్కలూరు, శింగనగుట్టపల్లి గ్రామస్థులకు ఇలాంటి కష్టాలు తరచూ ఎదురవుతున్నాయి. కొత్త చోట శ్మశాన వాటిక లేదు. మృతి చెందిన తమ బంధువులకు గతంలో వారున్న ఊరిలోనే అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. కిలో మీటర్ల దూరం నడవాల్సి రావడం, వర్షాకాలంలో మోకాళ్లలోతు నీటిలోనే శవాన్ని మోసుకుంటూ వెళ్లడం తీవ్ర అసౌకర్యంగా మారిందని బాధితులు వాపోతున్నారు.





యాడికి మండలం గుడిపాడులోని శ్మశాన వాటిక ఇది. 1,716 మంది జనాభా ఉన్న ఈ గ్రామ అవసరాలకని గతంలో ప్రభుత్వం మూడెకరాల స్థలం కేటాయించగా.. దిబ్బలు వేస్తూ కొందరు ఆక్రమించారు. అరకొర స్థలంలోనే పూడ్చిన శవం పూర్తిగా అదృశ్యం కాకముందే ఆ శవానికి సంబంధించిన ఆనవాళ్లను బయట పడేసి అదే చోట మరో మృతదేహాన్ని పూడ్చాల్సి వస్తోంది. ఇక్కడి ప్రదేశమంతా రాళ్లమయం కావడంతో గోతులు కూడా లోతుగా తవ్వేందుకు వీలు కావడం లేదు. ఇటీవల ఒక ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా పక్కనే ఉన్న ఈ మూడెకరాల శ్మశానవాటిక నేలను చదును చేశారు. శ్మశాన వాటిక సమస్య సందిగ్ధంగా మారింది.

న్యూస్‌టుడే, తాడిపత్రి

మనిషి అద్దాల మేడలో జీవించినా.. పూరిపాకలో నివసించినా.. చివరకు చేరేది శ్మశానవాటికకే. చచ్చినా కష్టాలు తప్పటంలేదనే పరిస్థితి నెలకొంది. ఆరడుగుల నేల కోసం అవస్థలు తప్పటంలేదు. జనావాసాలు విస్తరిస్తున్న నేటి పరిస్థితుల్లో రాను రాను మరణించాక మనుషులకు

మిగతా 7లో

అయ్యప్ప భక్తుల వాహనాన్ని ఢీకొన్న కారు

9 మందికి గాయాలు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండల దీక్ష ముగించుకొని ఇరుముడి కట్టుకొని శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప భక్తుల వాహనాన్ని ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో భక్తులు తీవ్రంగా గాయపడిన ఘటన బత్తలపల్లి మండలంలోని కోడేకండ్ల వద్ద బుధవారం జరిగింది. స్థానికులు, బాధితుల కథనం మేరకు గుత్తి మండలం తొండపాడుకు చెందిన అయ్యప్ప భక్తులు బుధవారం ఇరుముడి కట్టుకొని స్కార్పియో వాహనంలో శబరిమలకు బయలుదేరారు. కోడేకండ్ల వద్ద కదిరి వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు ఢీ కొనడంతో స్కార్పియో పల్టీలు కొడుతూ 50 అడుగుల దూరంలో ఎగిరిపడింది. అందులోని లీలావతి, మహేష్, డ్రైవర్ షేక్షావలి, గంగేశ్వర్‌రెడ్డి, రాజు, శివయ్య, శ్రీనివాసులు, మురళీకృష్ణ, రంగనాయకి గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన లీలావతిని 108 వాహనంలో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రమాదం జరిగిన వెంటనే వాహనంలోని బెలూన్లు తెరుచుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని బాధితులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై హారూన్‌బాషా సిబ్బందితో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్కార్పియోను ఢీకొన్న కారు డ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే పరారైనట్లు స్థానికులు తెలిపారు. కారు డ్రైవర్ నిర్లక్ష్యంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించినట్లు తెలిసింది.



ప్రమాదంలో దెబ్బతిన్న స్కార్పియో వాహనం



తీవ్రంగా గాయపడిన లీలావతి

అప్పుల బాధతో చేనేత కార్మికుడి ఆత్మహత్య



మృతి చెందిన బాలసుబ్రహ్మణ్యం

ధర్మవరం, న్యూస్‌టుడే: అప్పులబాధ భరించలేక యువ చేనేతకార్మికుడు బాలసుబ్రహ్మణ్యం (28) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. పట్టణంలోని శారదానగర్‌కు చెందిన బాలసుబ్రహ్మణ్యం సొంతమగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు బిగించి పంకాకు చీరను బిగించి ఉరివేసుకుని బలవన్మరణం చెందారు. ఇంటి తలుపులు వేసి ఉండటాన్ని స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు తలుపులు తెరిచి చూసేటప్పటికి బాలసుబ్రహ్మణ్యం ఉరితాడుకు వేలాడుతూ కనిపించారు. పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి పరమేష్ ఏడాది కిందట చనిపోయారు. తల్లి కోమల, సోదరుడు గోపాలకృష్ణ ఉన్నారు. సొంతమగ్గం ఏర్పాటు చేసుకొని పట్టుచీరలు నేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. కుటుంబభారం మీదపడటం, రూ.మూడు లక్షల వరకు అప్పులు ఉండటంతో వాటిని తీర్చే మార్గం లేక ఉరివేసుకొని మృతి చెందాడని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నూర్ అహమ్మద్ కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

ట్యాంకరు ఢీకొని వ్యక్తి దుర్మరణం



మృతి చెందిన ఈశ్వరప్ప

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మేళాపురం క్రాస్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. సీఐ చినగోవిందు వివరాల మేరకు.. పరిగి మండలం ఊటకూరుకు చెందిన ఈశ్వరప్ప(48) చౌడేశ్వరికాలనీలో ఉంటూ కూరగాయల వ్యాపారం చేస్తున్నాడు. అదే కాలనీకి చెందిన శ్రీనివాస్‌తో కలిసి ద్విచక్రవాహనంలో వస్తుండగా వెనుక నుంచి నీటి ట్యాంకర్ ఢీకొంది. వాహనం కిందపడి ఈశ్వరప్ప మృతి చెందగా శ్రీనివాస్ స్వల్పగాయాలతో బయటపడ్డారు. ట్రాక్టర్ చోదకుడు మద్యంతాగి నడపటంతో ప్రమాదం చోటుచేసుకొందన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఆస్పత్రికి శవపరీక్ష నిమిత్తం తరలించామన్నారు. ఈశ్వరప్పకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారు ఆస్పత్రి వద్దకు చేరుకొని బోరున విలపించారు. చోదకుడు పరారీలో ఉన్నాడు.

విద్యార్థిని ఆత్మహత్య

కంచిసముద్రం(లేపాక్షి): కంచిసముద్రం పంచాయతీ మద్దిపికి చెందిన ఇంటర్ విద్యార్థిని ఉమాదేవి(17) కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకుంది. విద్యార్థిని తండ్రి అంజినప్ప వివరాల మేరకు... ఉమాదేవి కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేది. పలు ఆస్పత్రులు తిరిగినా ప్రయోజనం లేకపోయింది. జీవితంపై విరక్తి చెంది మంగళవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుంది. ఎస్‌హెచ్‌వో చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని శవపరీక్షకు తరలించారు.

వ్యక్తి దారుణ హత్య



దారుణ హత్యకు గురైన రాజు

తాడిపత్రి గ్రామీణం. న్యూస్‌టుడే: తాగిన మైకంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన బుధవారం వెలుగుచూసింది. గ్రామీణ సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని పెన్నానది వంతెన కింద మృతదేహం ఉన్నట్లుగా తమకు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించామన్నారు. మృతుడి వద్ద లభ్యమైన పర్సు ఆధారంగా పట్టణంలోని సీపీఐ కాలనీలో ఉండే పందుల రాజుగా(28) గుర్తించామన్నారు. మంగళవారం రాత్రి రాజుతో పాటు మరికొందరు పెన్నానదిలో మద్యం తాగినట్లుగా మృతదేహం సమీపంలో ఆనవాళ్లు లభించాయన్నారు. రాజు తలపై రాళ్లతో కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. అనంతరం మృతదేహం కనిపించకుండా చేసేందుకు.. పైన సంచులు కప్పి ఉంచారని తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ పేర్కొన్నారు. మృతుడు ఆదోనిలో రెండు వివాహాలు చేసుకున్నట్లు తెలిసిందన్నారు.

తల్లి మందలించిందని బలవన్మరణం



విద్యార్థిని మృతదేహం

చెరువుదొడ్డి (గుమ్మఘట్ట), న్యూస్‌టుడే : మండలంలోని చెరువుదొడ్డి గ్రామానికి చెందిన నాయకుల శ్రావణి (16) అనే విద్యార్థిని బుధవారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రాయదుర్గం బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రావణి రోజులాగే బుధవారం కళాశాలకు వెళ్లి ఇంటికొచ్చింది. ఇంటికొచ్చిన వెంటనే టీవీ చూస్తూ కూర్చున్న శ్రావణిని తల్లి నాయకుల లింగమ్మ పనులు చేయకుండా రోజూ టీవీ చూస్తూ కూర్చొంటావని గట్టిగా మందలించింది. దీనికి మనస్తాపం చెందిన శ్రావణి క్షణికావేశంతో ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకొన్న ఎస్ఐ రాఘవేంద్ర, ఏఎస్ఐ ప్రసాద్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచార నిందితుడికి యావజ్జీవ శిక్ష

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బాలికను బలవంతంగా ఆటోలో తీసుకొని వెళ్లి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి జిల్లా న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి యావజ్జీవ (జీవితకారాగార) శిక్ష ఖరారు చేశారని ధర్మవరం గ్రామీణ సీఐ శివరాముడు తెలిపారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బత్తలపల్లి మండలం రాఘువంపల్లికి చెందిన ఆటో డ్రైవర్ సాకే శ్రీరాములు స్థానిక ఆర్డీటీ వసతి గృహంలో ఉంటూ జిల్లా పరిషత్‌బాలికల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఓ బాలికను 2017 మార్చి 17 తేదీన బలవంతంగా ఆటోలో తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు పేర్కొన్నారు. బాలిక బంధువుల ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితున్ని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. విచారణ అనంతరం దోషిగా తేలడంతో సాకే శ్రీరాములుకు యావజీవశిక్షను ఖరారు చేసి రూ.51 వేలు జరిమాన విధించినట్లు సీఐ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సై హారూన్‌బాషా ఉన్నారు. సాకే శ్రీరాములును పోలీసులు ఉపకారాగారానికి తరలించారు.

ఎదురుదాడిపై నిరసన గళం!



తాడిపత్రిలో బైఠాయించిన తెదేపా నాయకులు

(మొదటి పేజీ తరువాయి) ధ్వంసం చేశారు. నాలుగు లారీలు, ఓ ఇన్నోవా అద్దాలను కూడా ధ్వంసం చేశారు. పట్టణ సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్సైలు రాఘవరెడ్డి, శ్రీధర్ చేరుకుని ఇరువర్గాలతో మాట్లాడారు. చివరకు ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు జేసీ వర్గానికి చెందిన చాణక్యరెడ్డి, ప్రసాద్‌నాయుడు, మరో ఏడుగురిపై కేసు పెట్టారు. మరోవైపు విచిత్రంగా రవాణా సంస్థ యజమాని కాకర్ల చంద్రశేఖర్, ప్రసాద్‌పైనా కేసు పెట్టారు. అయితే ఈ దాడిలో కీలకంగా వ్యవహరించిన జేసీ ముఖ్య అనుచరులను అదుపులోకి తీసుకోకుండా, ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారని కాకర్ల రంగనాథ్ బుధవారం తన అనుచరులతో ధర్నా చేశారు.

ఒక్కటైన వ్యతిరేక వర్గం..: ఇదే సమయంలో జేసీ సోదరుల తీరుపై కొంత కాలంగా మండిపడుతున్న కార్పొరేటర్ జయచంద్రారెడ్డి, అతని సోదరుడు జగదీశ్వర్‌రెడ్డి, ఫయాజ్‌బాషా తదితరులు కాకర్ల రంగనాథ్‌తో కలిశారు. బుధవారం నిరసనలో వీరంతా పాల్గొన్నారు. వాస్తవానికి వీరిలో జగదీశ్వర్‌రెడ్డి, ఫయాజ్‌బాషా తదితరులంతా మొదటి నుంచి తెదేపాలో ఉన్నారు. జేసీ సోదరులు గతంలో కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు వారిని ఎదుర్కొని ధీటుగా నిలిచారు. గత ఎన్నికలకు ముందు జేసీ సోదరులు తెదేపాలోకి రావడం.. ఎంపీ, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సొంత స్థానికంగా సొంత పార్టీ వారినే అణగదొక్కే యత్నాలు చేస్తున్నారంటూ వీరంతా దూరమయ్యారు. ఈనేపథ్యంలో సరైన సమయం కోసం వేచి చూస్తున్న వీరంతా బుధవారం జత కలిశారు. మరోవైపు వీరు పట్టణ పోలీస్ స్టేసన్ ఎదుట బైఠాయించారు. అక్కడికి వచ్చిన ఇన్‌ఛార్జి డీఎస్పీ మహబూబ్‌బాషా వచ్చి సర్దిచెప్పారు.

సొంత పార్టీపై దాడులేల?..: జేసీ సోదరుల, వారి అనుయాయుల తీరు ఇప్పుడు జిల్లా తెదేపాలో చర్చనీయాంశంగా మారుతోంది. పార్టీలో మొదటి నుంచి ఉంటున్న వారిపై వీరు కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరించడం ఏంటనేది ప్రశ. వాస్తవానికి తెదేపాకే చెందిన తాడిపత్రిలోని కౌన్సిలర్ జయచంద్రారెడ్డి పురపాలికకు వ్యతిరేకంగా మాట్లాడారని అతడిని మూడు నెలల కిందట సస్పెండ్ చేశారు. ఇటీవల ఆ సస్పెన్షన్ ముగియడంతో పురపాలిక సమావేశానికి హాజరైన ఆయనను, ఆరంభంలోనే మళ్లీ మూడు నెలలు సస్పెండ్ చేశారు. కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు. ఇదిలా ఉంటే.. అనంతపురం నగరపాలికలో తెదేపా పాలకవర్గం ఉంది. అయితే జేసీ వర్గంగా పేరున్న కొందరు కార్పొరేటర్లు పదేపదే నగరపాలిక తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఈ లెక్కన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే ప్రశ్నలు వస్తున్నాయి. ఇక్కడ అవేవీ లేకపోయినా.. తాడిపత్రిలో మాత్రం అవినీతి, అక్రమాలపై జయచంద్రారెడ్డి మాట్లాడుతున్నారని అతనిపై పదేపదే వేటు వేస్తుండటం విశేషం. అసలు ఏమాత్రం వ్యతిరేకంగా మాట్లాడితే వారిపై ఉద్దేశ పూర్వకంగా దాడులు జేసీ సోదరులు, తమ అనుయాయులతో దాడులు చేయిస్తున్నారంటూ సొంత పార్టీ వారే మండిపడుతున్నారు. తాజాగా తాడిపత్రిలో ఒక్కటైన వారంతా వారం పదిరోజుల్లో ముఖ్యమంత్రిని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. మరోవైపు కొందరు నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనీ.. వీరితో పార్టీకి నష్టమని జేసీ వర్గీయులు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.

మళ్లీ ప్రేక్షక పాత్రే..: ఇక తాడిపత్రి పోలీసుల తీరుపై ఇటీవల విమర్శలు వస్తుండగా, తాజాగా మంగళవారం రాత్రి జరిగిన ఘటనతో మళ్లీ వారిది ప్రేక్షక పాత్ర అనేది మరోసారి రుజువైంది. పోలీసులకు తెలిసే దాడులు జరిగినా సరే అడ్డుకోలేకపోయారంటూ తెదేపా నాయకులు మండిపడుతున్నారు. అలాగే సీఐలు కూడా ఏకపక్షంగా ఉన్నారని మండిపడ్డారు. ఇటీవలే ఎమ్మెల్యే జేసీ ఇద్దరు సీఐలపైనా, మిగిలిన వారిపైనా ఒంటికాలిపై లేవగా.. జిల్లా పోలీసు అధికారుల సంఘం ఒకానొక దశలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జేసీ సోదరుల తీరుపై గట్టిగా కౌంటర్ ఇవ్వాలని కూడా అనుకున్నారు. ఇది మరవక ముందే అక్కడి సీఐలు, పోలీసులు జేసీ అస్మిత్‌రెడ్డి ఇంటికి వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, కేక్ తినిపించడం కూడా జిల్లా పోలీసులకు మింగుడు పడటం లేదు. జిల్లా పోలీస్ బాస్ కఠినంగా ఉంటూ, వెన్నంటి సహకారం అందిస్తేనే తాము ఎవరిపై అయినా చర్యలు తీసుకునే వీలుంని అవకాశం ఉంటుందని కొందరు పోలీసులు పేర్కొంటున్నారు.

ముఖ్యనేత కుమారుడిని కలిశారనేనా..

కాకర్ల చంద్రశేఖర్‌కు చెందిన రవాణా సంస్థపై దాడికి అసలు కారణం ఏంటనేది ఆరా తీస్తే.. కొన్ని ఆసక్తికర విషయాలు బయటకొస్తున్నాయి. కొందరు లారీ డ్రైవర్ల మధ్య చిన్న వివాదం వస్తే కొందరికి కాకర్ల రంగనాథ్ మద్దతుగా నిలవగా, మిగిలినవారు జేసీ వర్గీయుల వద్దకు వెళ్లారని తెలిసింది. తమను కాదని పంచాయితీ చేయడం ఏంటని ఈ దాడి జరిగిందని కొందరు చెబుతున్నారు. అయితే ఇందులో మరో కోణం ఉందని తెలుస్తోంది. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలో ఓ కీలక ప్రజాప్రతినిధి కుమారుడిని కాకర్ల రంగనాథ్, ఫయాజ్‌బాషా, జగదీశ్వర్‌రెడ్డి వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో తమకు పూర్తిగా వ్యతిరేకమైన వారిని కలిశారనే ఉద్దేశంతో ఇలా దాడిచేసి ఉంటారనే వాదన కూడా వినిపిస్తోంది.

చికెన్ ధరలు

బ్రాయిలర్ -	కేజీ
కోడిమాంసం -	రూ. 160
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.190
బోన్‌లెస్ -	రూ.320
హోల్‌సేల్ లైవ్ -	రూ 88
నాటుకోడి (లైవ్) -	రూ.320
నాటుకోడి మాంసం -	రూ.420

మటన్ ధరలు

పొట్టేలు మాంసం - కేజీ	రూ.500
గొర్రె మాంసం - కేజీ	రూ.400

చేపలు ధరలు

సాధారణ చేపలు	రూ.120
కట్ల రూహు చేపలు	రూ.130
బాంగ్డా చేపలు-	రూ.200
బోన్‌లెస్ చేపలు-	రూ.220
చిన్న టైగర్ రొయ్యలు-	రూ.240
పీతలు -	రూ.170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) -	రూ.53
హోల్‌సేల్(100) -	రూ.410

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	410.00	311.00
గరిష్ఠ ధర:	615.00	371.00
సగటు ధర:	551.00	326.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... ఒక్క క్షణం
- గౌరి.... జుమాంజి
- గాయత్రి.. 2 కంట్రీస్
- గౌతమి... ప్రాజెక్ట్ జెడ్
- త్రివేణి... టైగర్ జిందా హై
- తరంగిణి... ఒక్క క్షణం
- తేజస్విని... జవాన్
- శాంతి... హలో
- సుధ.. 2 కంట్రీస్
- స్వప్న... సర్వానిక్ రాయ్
- ఎస్వీ సినిమ్యాక్స్.. ఎంసీఏ
- నీలిమ... రాజాది గ్రేట్

ఉన్నత చదువు... ఉపాధి కరవు!

◆ గమ్యం లేని 'ఫార్మా-డి' ◆ రోడ్డెక్కిన నిరుద్యోగులు ◆ పట్టించుకోని ప్రభుత్వాలు



నిరసన తెలియజేస్తున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, అనంతపురం (వైద్యం)

ఫార్మ్-డి... దీనినే డాక్టర్ ఆఫ్ ఫార్మసీగా పిలుస్తారు. ఇది విదేశీ కోర్సు. భవిష్యత్తు ఈ కోర్సుదే అని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఆరంభించింది. ఎంబీబీఎస్ డాక్టర్లతో సమానం అంటూ బాహాటంగా ప్రకటించింది. ఈ కోర్సును ప్రవేశ పెట్టిన ప్రభుత్వం.. అదే అభ్యర్థులకు ఉద్యోగ, ఉపాధి మార్గాలను చూపడం మరిచింది. గత ప్రభుత్వాల తప్పిదాలకు వేల మంది అభ్యర్థుల భవిష్యత్తు అంధకారంలో పడింది. తమకు ఉపాధి.. ఉద్యోగ మార్గాలను చూపాలంటూ రోడ్డెక్కి నిలదీస్తున్నారు. ఇది ఒక్క అనంత జిల్లాకే పరిమితం కాలేదు.. తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్య జఠిలంగా తయారైంది. ఇప్పటికే వేల మంది ఫార్మ్-డి కోర్సును పూర్తి చేసుకున్నారు. దిక్కుతోచక నిరసన బాట పట్టారు. వీరు ఏ ఉద్యోగానికి అర్హులో సాక్షాత్తు ప్రభుత్వానికే స్పష్టత లేదంటే అతిశయోక్తి కాదేమో!. ప్రభుత్వాల వైఖరి, అవగాహన లేమి వేల మంది అభ్యర్థుల పాలిట శాపంలా మారింది.

2008లో ప్రవేశం...

ఫార్మా-డి కోర్సు కాల వ్యవధి ఆరేళ్లు. దీన్ని 2008లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఇలా తెలుగు రాష్ట్రాల్లో 116 కళాశాలలను ప్రారంభిస్తే. . ఇందులో మన రాష్ట్రంలోనే 60 ఉన్నాయి. అనంతపురం జిల్లాలో రెండు ఏర్పాటయ్యాయి. ఇప్పటికే 26 వేల మంది విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని నిరుద్యోగులుగా మారారు. మన జిల్లాలో 360 మంది ఉపాధి కోసం నిరీక్షిస్తున్నారు. మరో 360 మంది చదువుతున్నారు. ఎంబీబీఎస్ పట్టభద్రులకు... ఫార్మా-డి పట్టభద్రులకు ఎలాంటి తేడా లేదు. సిలబస్ అంతా ఒక్కటే. కేవలం శవ పరీక్ష, శస్త్ర చికిత్సలు మాత్రమే ఎంబీబీఎస్ డాక్టర్లు చేస్తారు. మిగిలిన పాఠ్యాంశాలన్నీ ఒక్కటే. విదేశాల్లో అయితే వ్యాధి నిర్ధరణ తర్వాత ఏ తరహా మందులు, ఎంత మోతాదులో వాడాలనే దానిపై ఫార్మా-డి డాక్టర్లు నిర్ధరిస్తారు. మన దేశంలో ఈ వ్యవస్థనే లేదు. కన్వీనర్ కోటా కింద ప్రతి ఏటా రూ.80 వేలు ప్రకారం ఆరేళ్లు ఫీజు చెల్లిస్తున్నారు. అదే యాజమాన్య కోటా కింద అయితే కోర్సుకు మొత్తం రూ.15 లక్షలు దాకా వెచ్చిస్తున్నారు. ఉపాధి కల్పనలో స్పష్టత లేకపోవడంతో... బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వెళ్లి ఏ రూ.10వేలో. . రూ.12 వేలకో విధిలేక ఉద్యోగం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు తగిన చర్య తీసుకోలేదు.

దిక్కుతోచక నిరసనబాట...

ఫార్మా-డి అంటే వైద్య వృత్తికి సంబంధించింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బోడి గుండుకు.. మోకాలికి ముడిపెట్టింది. జేఎన్టీయూ అనుబంధంగా కళాశాలలను ప్రారంభించింది. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో అయితే వైద్య విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా నడుస్తున్నాయి. వీటిపై కూడా కనీస స్పష్టత లేదంటే విద్యార్థుల జీవితాలతో ఎలా చెలగాటం ఆడుతుందో అవగతం అవుతోంది. మన జిల్లాలో రెండు ప్రైవేట్ యాజమాన్యాల కింద ఉన్నాయి. ప్రతి ఏటా అరవై మంది చదువు పూర్తి చేసుకుంటున్నారు. ఇలా జిల్లాలోనే 360 మందిపైగా నిరుద్యోగులుగా ఉన్నారు. వీరందరూ తమకు భవిష్యత్తు చూపాలంటూ రోడ్డెక్కారు. రెండు రోజులుగా దీక్ష చేస్తున్నారు. ఈ నిరసన రాష్ట్ర వ్యాప్తంగా కార్యరూపం దాల్చడానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వారికి ఒక మార్గం చూపాల్సిన అవసరం ఉంది.

వ్యాధులపై అధ్యయనం చేశాం



ఎంబీబీఎస్‌తో సమానంగా సిలబస్ ఉంది. కేవలం శవ పరీక్ష, శస్త్ర చికిత్సలు మాత్రమే చేయం. తక్కిన అన్ని పాఠ్యాంశాలను చదివాం. వంద రకాల వ్యాధులపై క్షుణ్నంగా చదువుకున్నాం. ఇప్పుడు మాకు ఉపాధి లేదు. మా భవిష్యత్తు ఏమిటి?. **- భవాని, ఫార్మా-డి విద్యార్థిని**

ఆరేళ్లు చదివాం



ఒకటి.. రెండేళ్లు కాదు.. ఆరేళ్లు కోర్సు చదివాం. ఎంతో భవిష్యత్తు ఉందని ప్రభుత్వం నమ్మించింది. ఇప్పుడు కోర్సు పూర్తి చేశాక ఉపాధి చూపడం లేదు. మా తల్లిదండ్రులు రూ.లక్షలు వెచ్చించారు. మా భవిష్యత్తుపై వారికి బెంగ పట్టుకుంది.

- ప్రియాంక, ఫార్మా-డి నిరుద్యోగి

ఎంసీఐ గుర్తింపు లేదు



ఫార్మా-డి కోర్సుకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) గుర్తింపు ఉంది. కానీ.. ఈ పీసీఐకి భారత వైద్య మండలి (ఎంసీఐ) గుర్తింపు ఇవ్వలేదు. ఇలాంటప్పుడు మా డిగ్రీలకు గుర్తింపు ఉందా లేదా అన్నది ప్రభుత్వమే చెప్పలేకపోతోంది. అసలు మీ కోర్సు ఉందా అని మంత్రినే చెబుతున్నారు.

- మమత, ఫార్మా-డి విద్యార్థిని

జీవితాలతో ఆడుకుంటున్నారు



ఏదైన ఒక రోడ్డును రూ.10 లక్షలతో నిర్మిస్తే ప్రభుత్వం నాణ్యతను చూస్తోంది. కానీ వైద్య రంగానికి రూ.16 వేల కోట్లు వెచ్చిస్తోంది. ఇలాంటప్పుడు వైద్య విద్యార్థుల భవిష్యత్తు ఏంటని చూడకపోతే ఎలా? ఎన్నో ఆశలతో ఈ కోర్సులో చేరాం. ఏదో ఒక దారి చూపాల్సిందే. డాక్టర్లతో సమానంటూ చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు స్పందించకపోతే ఎలా?.

- లక్ష్మికాంత్, ఫార్మా-డి సమాఖ్య అధ్యక్షుడు

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న మంత్రి, అధికారులు

రామగిరి (కనగానపల్లి), న్యూస్‌టుడే: గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారం అందిస్తున్నట్లు మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. బుధవారం కనగానపల్లి మండలం మామిళ్లపల్లిలో రెండోరోజు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం-ఆనందం అనే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని విధాలుగా చర్యలు చేపట్టారని, దీనిలో భాగంగానే ఇంటింటికీ మరుగుదొడ్డిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. గడిచిన మూడేళ్లలో వైద్య, ఆరోగ్యం రంగాల ప్రగతిని వివరించిన మంత్రి మాట్లాడుతూ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ వైద్యసేవ, ఎన్టీఆర్ బేబికిట్‌లు, ఉచిత డయాలసిస్, చంద్రన్న సంచార చికిత్స వంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చినట్లు వివరించారు. మామిళ్లపల్లి పంచాయతీలో దాదాపు రూ.20 కోట్లు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రైతు రథం పథకం ద్వారా ట్రాక్టరు, ఉపకార వేతనాల బాండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మగీత, ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హరేరామ్‌నాయక్, ఎంపీడీవో, తహసీల్దార్లు కుమారస్వామి, కుళ్లాయిస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పది లక్షల మందికి పక్కా గృహాలు



మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

గ్రామదట్ల (రాయదుర్గం (గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇస్తామని, 10 లక్షల పక్కా గృహాలు నిర్మిస్తామని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం రాయదుర్గం మండలం గ్రామదట్లలో గ్రామ సర్పంచి తిమ్మక్క అధ్యక్షతన జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామ సభకు మంత్రి కాలవ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతుల పొలాల్లో చేపట్టిన సేద్యపు కుంటల ఏర్పాటుకు భూమిపూజ చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. అనంతరం గ్రామసభలో మంత్రి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమన్నారు. గ్రామాభివృద్ధి చెందినప్పుడే ప్రజలు సుఖసంతులతో ఉంటారన్నారు. అందరికీ ఆరోగ్యం అందించడం తమ లక్ష్యమన్నారు. గ్రామదట్ల నుంచి టి.వీరాపురం, ఎం.హనుమాపురం ప్రధాన రహదారులను తారురోడ్డుగా ఆధునీకరించాలని గ్రామ ప్రజలు మంత్రిని కోరారు. రాయదుర్గం ఎంపీపీ భారతి, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సెల్వరాజు, తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, రాయదుర్గం మండల కన్వీనర్ హనుమంతు, జన్మభూమి కమిటీ సభ్యులు నాగరాజు, భీమసేనరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో ప్రజల వద్దకే ప్రభుత్వం



మంత్రి, ఎమ్మెల్యేకు గొర్రెపిల్లను బహుమతిగా అందిస్తున్న గొర్రెల కాపరి

మాల్యవంతం (బత్తలపల్లి), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో ప్రజల వద్దకే ప్రభుత్వం వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తోందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం బుధవారం బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో నిర్వహించారు. మంత్రి, ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సర్పంచి హేమలత, ఎంపీటీసీ సభ్యురాలు సాయిలీల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ హంద్రీ నీవా, గాలేరు నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూర్తి చేసి చరిత్రను తిరగరాశారన్నారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాలలోని చెరువులకు నీటిని విడుదల చేశామన్నారు. ఎమ్మెల్యే గోనుగుంట్ల ప్రభుత్వంతో పోరాటం చేసి ధర్మవరం చెరువును నీటితో నింపించారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపకార వేతనాలు, మహిళా సంఘాల సభ్యులకు రుణాలు అందించారు. రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. రంగనాయకులు, సంతోష్ మంత్రి, ఎమ్మెల్యేకు గొర్రె పిల్లను బహుమతిగా అందించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రమామణి, పీడీలు వెంకటేశ్వర్లు, రామారావు, తెదేపా నాయకులు నారాయణరెడ్డి, మంజునాథ, కృష్ణమనాయుడు, ఎం.వి.చౌదరి, వీరనారప్ప, సుబ్బరాయుడు, జయప్ప, నాగభూషణ, రాము, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మంత్రి ఆరా

ధర్మవరం: మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు బుధవారం ధర్మవరం వచ్చారు. ఆయనకు ఎమ్మెల్యే స్వాగతం పలికారు. ఎమ్మెల్యేతో పాటు ఆర్డీవో బాలానాయక్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రామాంజనేయులు తదితరులు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ధర్మవరంలో ఈ నెల 11న నిర్వహిస్తున్న జన్మభూమి ముగింపుసభ, జలహారతి కార్యక్రమానికి సీఎం చంద్రబాబు వస్తుండటంతో ఏర్పాట్లపై మంత్రి, ఎమ్మెల్యే చర్చించారు.

ఆరోగ్యంతో అభివృద్ధి : కలెక్టర్



మెప్మా సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్ వద్ద కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు

మడకశిర: అందరూ ఆరోగ్యంగా ఉంటే సమస్యలు పరిష్కరించుకుని అభివృద్ధి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ వీరపాండియన్ తెలిపారు. మడకశిరలోని శివాపురంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమిలో ప్రస్తావించే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారని, కుదరనివాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే సంబంధితశాఖల అధికారులు చర్యలు చేపడతారన్నారు. మడకశిర ప్రాంతానికి హంద్రీనీవా నీరు ఈఏడాదిలోపు అందించేందుకు సన్నాహాలు సాగుతున్నాయన్నారు. ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉందని, 35 గ్రామాల్లో శుద్ధజల కేంద్రాల ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలోని పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వస్థలం చూడాలని అధికారులను ఆదేశించారు. మెప్మా సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈరన్న, శిక్షణ కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, తెదేపా పట్టణ అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు ప్రకాష్, ఎంపీపీ బొజ్జప్ప, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, నాయకులు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ, B.S.F., CRPF, ITBP, S.S.B., కానిస్టేబుల్ మొ॥ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ ఇస్తున్న "శ్రీరత్న డిఫెన్స్ అకాడమీ" నందు P.T.I. (ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్)గా శిక్షణ ఇవ్వడానికి అభ్యర్థి కావలెను. జీతం 8000/- to 12,000/- మరియు హాస్టల్ వసతి కలదు.
వివరాలకు సం॥
శ్రీరత్న డిఫెన్స్ అకాడమీ
కొడిమి క్రాస్, రాచానపల్లి, అనంతపురం.
7780784921
7901268488

హిందూపురం

బిందుసేద్యంతో నీటిపొదుపు

యగ్నిశెట్టిపల్లి(చిలమత్తూరు): నీటి పొదుపు బిందు సేద్యంతో సాధ్యమని ఉద్యానవనశాఖ ఏపీడీ విజయశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం యగ్నిశెట్టిపల్లిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదెకరాల్లోపు ఉన్న రైతులకు 90 శాతం రాయితీ, ఆపైన ఉన్నవారికి 50 శాతం రాయితీతో అందజేస్తున్నట్లు తెలిపారు. ఏపీడీ చంద్రశేఖర్, ఎంఐడీసీ సత్యనారాయణమూర్తి, ఎంఐఏవో సుమియభాను, పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోండి

చిలమత్తూరు: మండలవ్యాప్తంగా మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జడ్పీ సీఈవో శోభాస్వరూపరాణి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 28లోపు అన్ని మరుగుదొడ్లు పూర్తిచేయాలన్నారు. చెత్తతో సంపద సేకరణకోసం మండలంలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏవో వెంకటనాయుడు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో రమణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


శాసనకోటలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

శాసనకోట(పరిగి): మండలంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తున్నామని పరిగి ఎంపీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని శాసనకోట, శీగుపల్లి గ్రామాల్లో అధికారుల బృందం పర్యటించింది. శాసనకోటలో సర్పంచి శారదమ్మ అధ్యక్షతన, మండల ప్రత్యేక అధికారి నాగరంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎస్‌ఐ రాంభూపాల్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిక్షణకు పోలీసుశాఖ కృషి చేస్తోందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. శాసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఉప సర్పంచి వెంకటేశులు, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, వ్యవసాయ అధికారిణి టి.చైతన్య, ఏఈ వేణుగోపాల్‌తో, సాగునీటి సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, వివిద శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. శీగుపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీవో బాలమునయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.

కల్లూరు, బిసలమానేపల్లి(లేపాక్షి): ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీపీ హనోక్ తెలిపారు. కల్లూరు, బిసలమానేపల్లి పంచాయతీల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ కృష్టప్ప, జడ్పీటీసీ ఆదినారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు పండుగను ఘనంగా నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో ఉచితంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీకి నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి విశ్వనాథ్, మండల ప్రత్యేకాధికారి రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీవో సులోచన, ఎంఈవో నాగరాజునాయక్, వ్యవసాయాధికారి సురేంద్రనాయక్, వైద్యాధికారులు శ్రీదేవి, హేమలత, వెలుగు ఏపీఎం రఘునాథరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహన్, ఏఈలు అశ్వర్థనారాయణ, హనుమేనాయక్, జ్యోత్స్న, సౌమ్య, ఉపాధి ఏపీఓ లక్ష్మీభాయి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


బిసలమానేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ హనోక్


గర్భిణులకు మంగళద్రవ్యాల అందజేత

పలగలపల్లి(చిలమత్తూరు): జన్మభూమితో ప్రజాసమస్యలు తీరుతాయని ఎంపీపీ నౌజియాభాను పేర్కొన్నారు. పలగలపల్లి పంచాయతీలో సర్పంచి జయశంకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ రైతురథం కింద మండలానికి 35 ట్రాక్టర్లు అందజేశారన్నారు. జడ్పీటీసీ లక్ష్మినారాయణరెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు రేషన్ కార్డులు లేనివారికి నూతనంగా అందజేసినట్లు పేర్కొన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లకు మూడేసి వినతులు వచ్చాయని అధికారులు తెలిపారు. గురువారం కొడికొండ పంచాయతీలో జన్మభూమి ఉంటుంది. గర్భిణులకు మంగళద్రవ్యాలు అందించారు. మండల ప్రత్యేకాధికారి శుభదాస్, తహసీల్దార్ మారుతిప్రసాద్, వైస్‌ఎంపీపీ వెంకటరెడ్డి, ఏపీఎం నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సుబ్రమణ్యం, ఏపీవో అమరావతి, ఏవో రాజ్యలక్ష్మి, మండల పశువైద్యాధికారి సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ సౌజన్య, ఆర్‌ఐలు భాస్కర్‌రెడ్డి, బిలాల్, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు శివప్ప, తెదేపా నాయకుడు అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

మలుగూరు(హిందూపురంగ్రామీణం),న్యూస్‌టుడే: మహిళలకు రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ప్రతి పంచాయతీ గ్రామాల్లో మహిళా పోలీసు వలంటీరును నియమించినట్లు గ్రామీణ సీఐ వెంకటేశులు పేర్కొన్నారు. ఎంపీడీఓ కె.శ్రీలక్ష్మీ, తహసీల్దార్ చల్లా విశ్వనాథ్ పర్యవేక్షణలో సర్పంచి రషీద్ అహ్మద్ అధ్యక్షతన మలుగూరులో జన్మభూమి జరిగింది. బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాలకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చంద్రన్న సంక్రాంతి సరకులను ఎంపీపీ సుభద్రమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ అందజేశారు. కూలీలకు ఉపాధిపథకం జాబ్‌కార్డులు, బాధితులకు చంద్రన్న బీమా నగదు రూ.4.80లక్షలు పంపిణీ చేశారు. ఉపసర్పంచి నరసింహులు, మాజీ సర్పంచి బాబిరెడ్డి, ఈఓఆర్‌డీ శివన్న, అధికారులు సుదర్శన్, ఇమ్రాన్‌ఖాన్, కాశీవిశ్వనాథ్, గోపాలకృష్ణమూర్తి, హేమచంద్ర, రామాంజనేయులు, జన్మభూమి కమిటీ సభ్యుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం నిర్మించి సిబ్బందిని నియమించాలని మలుగూరులో నిర్వహించిన జన్మభూమిలో ప్రజాప్రతినిధులు, అధికారులను రంగపురం మహిళలు నిలదీశారు. అద్దెభవనంలోని కేంద్రంలో అరకొర సదుపాయాలున్నాయన్నారు. ప్రతిపాదనలు పంపామని అనుమతులు, నిధులు రాగానే పనులు చేపడతామని ఏసీడీపీఓ శ్రీలత తెలిపారు. గ్రామసభలో సమస్యలు విన్నవించుకుందామంటే బయటకు గెంటేయడం సబబుకాదని యువకుడు అశ్వర్థనారాయణ ఆవేదన వ్యక్తంచేశాడు. అధికారులతో యువకుడు వాదించడంతో గ్రామీణ సీఐ వెంకటేశులు, ఎస్‌ఐ శేఖర్, పోలీసులు నచ్చజెప్పారు. సామరస్యంగా మాట్లాడి పరిష్కరించుకోవాలని అడ్డు తగలకూడదని ఎస్‌ఐ తెలిపారు.


అధికారులను నిలదీస్తున్న రంగపురం మహిళలు

హిందూపురం పట్టణం: హిందూపురాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీ, బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని 2, 9, 19, 21 వార్డుల్లో జన్మభూమి నిర్వహించారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ కొద్దినెలల్లో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. చంద్రన్న సంక్రాతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాము, నాయకులు నాగరాజు, తిమ్మయ్య, కౌన్సిలర్లు శాంత, జయమ్మ, నాగమ్మ, అంజినప్ప, స్థానిక నాయకులు శివ, అనంద్, మూర్తి, అంజి, లింగప్ప, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని 3, 10, 22, 30 వార్డుల్లో సమావేశాలు నిర్వహించనున్నారు.


చంద్రన్న సంక్రాతి కానుకను అందజేస్తున్న ఛైర్‌పర్సన్ లక్ష్మీ

మట్కా నిర్వాహకుల అరెస్ట్

హిందూపురం: మేళాపురం, మణేసముద్రం ప్రాంతాల్లో గ్రామీణ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఎస్‌ఐ శేఖర్, టూటౌన్ ఎస్‌ఐ మహానంది, సిబ్బంది వెళ్లి మణేసముద్రం వద్ద మట్కా రాస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. రూ.83,220 స్వాధీనం చేసుకున్నారు.

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన
మీ కుటుంబసభ్యులు/ ఆత్మీయుల
అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి మరియు జయంతి
ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో
ప్రచురించేందుకు సంప్రదించండి. జి.ఎస్.టి. 5% అదనం
Cell: 8008001642
9000766043, 9989997628

మహిళల అభ్యున్నతికి కృషి



సింగిరెడ్డిపల్లిలో కేక్‌కోస్తున్న మహిళలు

ముద్దిరెడ్డిపల్లి(హిందూపురం అర్బన్),న్యూస్‌టుడే: మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయిపూలే ఎనలేని కృషి చేశారని పలువురు వక్తలు అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం విద్యాసంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. బలిజసేవా సంఘం ఆధ్వర్యంలో బలిజమహిళా మండలివారు సింగిరెడ్డిపల్లి, ముద్దిరెడ్డిపల్లిలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌కోశారు. తొలి మహిళా ఉపాధ్యాయునిగా ఆమె కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు విజయలక్ష్మీ, కవిత, లక్ష్మీ, హేమలత, లావణ్య, పద్మ, అనిత, నాగమణి, గీత, సుమలత, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు జయలక్ష్మి, సంఘం ప్రతినిధులు శ్రీకాంత్‌గౌడ్, నవీన్, మారుతి, రామచంద్ర, వెంకటనారాయణ తదితరులు కేక్‌కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. బహుజన్ సమాజ్‌పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరాములు, ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, మంజునాథ్, సిద్ధాలప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

లేపాక్షి, న్యూస్‌టుడే: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఎందరో విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దవచ్చని ప్రిన్సిపల్ కదిరప్ప అన్నారు. స్థానిక జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయిని వేదకుమారి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ వేదకుమారి అంకితభావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందినట్లు తెలిపారు. విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారన్నారు. ఆమెను పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధర్‌రావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.


వేదకుమారి దంపతులను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959615689 8008001778
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు ఈనాడు ఏజెంటును కానీ, ఈ నెంబరుకు ఫోన్ చేయండి 8008001642 9000766043
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీ కు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

హిందూపురం

దుకాణంలో చోరీ

హిందూపురం అర్బన్: దుకాణంలో సెల్‌ఫోన్ చోరీ జరిగింది. బాధితురాలు, పోలీసుల వివరాల మేరకు... గుడ్డం ఆటోస్టాండులోని లక్ష్మీసాయి ఎంటర్‌ప్రైజస్‌లో బుధవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి ఫెవికల్ కోసం వచ్చాడు. నిర్వాహకురాలు ఫెవికల్ డబ్బా తీసుకురావటానికి లోనికెళ్లగా టేబుల్‌పై ఉన్న సెల్‌ఫోన్‌తో ఉడాయించాడు. ఆచూకీకి ప్రయత్నించినా ఫలితం లేకపోవటంతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

హిందూపురంఅర్బన్: నూతన విద్యుత్తు స్తంభాలు, తీగలు అమర్చుతున్నందున గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చంద్రశేఖర్, ఏఈ మహబూబ్‌బాషా తెలిపారు. రహమత్‌పూర్, రైల్వేరోడ్, పాండురంగనగర్, అంబేడ్కర్‌నగర్, వీడీరోడ్, డీఎల్ రోడ్ ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త ఏడాదిలో పోలీసులకు మరిన్ని సవాళ్లు

ట్రాఫిక్ నియంత్రణకు రాజకీయ అడ్డంకి



హిందూపురం పట్టణంలో ట్రాఫిక్

హిందూపురం, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో పోలీసుల ముందు పలు సవాళ్లున్నాయి. బెట్టింగ్, మట్కా, స్థిరాస్తి వివాదాల కట్టడికి ఇప్పటి నుంచే ప్రణాళికతో సాగాల్సిన అవసరం ఉంది. హిందూపురం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించనుంది. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కీలకంగా మారనుంది.

స్థిరాస్తి వివాదాలు

పెనుకొండ వద్ద కియా పరిశ్రమ రావడంతో భూముల ధరలు అమాంతం పెరిగాయి. స్థిరాస్తి వ్యాపారులు అక్కడికి సమీపంలోని భూములపై కన్నేసి కొనుగోళ్లలో తిరకాసు పెడుతుండటంతో వివాదాలు రేగుతున్నాయి. పలు భూములకు సంబంధించి అన్నదమ్ములు, అమ్మకం, కొనుగోలుదారుల మధ్య గొడవలు జరిగాయి.

బెట్టింగ్ భూతం

పెనుకొండ డివిజన్‌లోని పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాలు పూర్తిగా కర్ణాటక సరిహద్దున ఉన్నాయి. బెట్టింగ్, మట్కా, జూదం పెద్దుఎత్తున సాగుతున్నాయి. గత ఏడాది 259 మట్కా కేసులు నమోదవగా రూ.17.5 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. క్రికెట్ బెట్టింగ్‌కు సంబంధించి 45 కేసులు నమోదుచేసి రూ.9.12 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు దాడులకు వెళ్లినప్పుడు కర్ణాటకకు మకాం మార్చడం, మళ్లీ ఇక్కడికి వచ్చి స్థావరాలు ఏర్పాటు చేసుకోవటం పరిపాటిగా మారింది.

పెరుగుతున్న సైబర్‌నేరాలు

పెద్దనోట్ల రద్దు తర్వాత నగదురహిత లావాదేవీలు పెరిగాయి. అంతర్జాల బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డుల వినియోగం పెరిగింది. ఇది కేటుగాళ్లకు వరంగా మారింది. ఇతర రాష్ట్రాల నుంచి నేరాలకు పాల్పడుతుండటంతో నిందితులను పట్టుకోవడం పోలీసులకు కష్టమవుతోంది. ఇలాంటి కేసుల్లో బ్యాంకర్లతో సమన్వయంతో ముందుకు సాగితేనే ఫలితం ఉంటుంది.

శాంతిభద్రతలు కీలకం

హిందూపురంలో భిన్నవర్గాల ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సామరస్యంగా వెళ్లాలి. చిన్న సంఘటన చోటుచేసుకొన్నా అప్రమత్తంగా వ్యవహరించాలి. గత సంవత్సరం చిన్నచిన్న సంఘటనలు పోలీసులను ఉలిక్కిపడేలా చేశాయి. దారిలోకి తెచ్చేందుకు ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకు శ్రమించాల్సి వచ్చింది.

నేరాలకు అడ్డుకట్ట



పెనుకొండ డివిజన్‌లోని పెనుకొండ, హిందూపురం, మడకశిర సర్కిళ్లు కీలకమే. హిందూపురంపై నిరంతర నిఘా ఉంచి ముందుకెళుతున్నాం. ప్రాథమికదశలోనే వివిధ సంఘటనలను నియంత్రిస్తున్నాం. గ్రామాల్లో ఘర్షణలు, వివాదాలు, ఆర్థిక నేరాలపై దృష్టిపెట్టాం. సైబర్‌నేరాలపై నిఘా పెంచుతాం. పురంలో ట్రాఫిక్ నియంత్రణ కొలిక్కి తెచ్చాం.

- కరీముల్లా షరీఫ్, డీఎస్పీ, పెనుకొండ

ఇరుకైన రహదారులు

❐ హిందూపురంలో ట్రాఫిక్ నియంత్రణ కత్తిమీద సామే. పట్టణంలో ఇరుకైన రహదారుల తోపాటు నడకదారిలోనే తోపుడుబళ్లు ఉన్నాయి. తాత్కాలిక డేరాలు వేసుకొని వ్యాపారాలు చేసేవారు ఎక్కువగానే ఉన్నారు. కిందటి సంవత్సరం చివర్లో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు శ్రీకారం చుట్టారు.

❐ ఈ ఏడాది పక్కాప్రణాళిక సిద్ధం చేసుకున్నా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రధానంగా చిల్లర వ్యాపారులు తమకు అనుకూలమైన నాయకుల నుంచి ఫోన్లు చేయిస్తూ రాజకీయంగా అడ్డుచక్రం వేస్తున్నారు.

❐ చోరీలు కూడా పెరుగుతున్నాయి. గత సంవత్సరం పట్టణంలో 10 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది మరిన్ని పెరిగే అవకాశం ఉంది.

❐ అధికారులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట పడటంలేదు.



హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న అధికారులు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

బిసలమానేపల్లి(లేపాక్షి), న్యూస్‌టుడే: బిసలమానేపల్లి పంచాయతీ ఎం.వెంకటాపురంలో పనిచేస్తూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన హరిప్రసాద్‌ను బుధవారం తహసీల్దార్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో సర్పంచి మాలక్క, అధికారులు సన్మానించారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంపై పాటను రాసి వినిపించడమే గాక పిల్లలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంపై ఆయన్ను అధికారులు అభినందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో తమవంతు భాగస్వామ్యం కావాలని కోరారు.

TET, SGT, SA, ALL
Note: R.C రెడ్డి ఆధ్వర్యంలో
5-1-2018 ఉ॥ 9 గం॥లకు ప్రారంభం.
• సైకాలజి: అవనిగడ్డ విశ్వనాథ్
• టిప్స్ చూసి టిక్ పెట్టండి
విన్నర్స్ కోచింగ్ సెంటర్
గురునాథ్ టాకీస్ దగ్గర, ADB బ్యాంక్ ప్రక్కన, హిందూపురం. 98495 13185, 8919437948

వృత్తివిద్యా కోర్సులతో ఉజ్వల భవిత



అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

హిందూపురంఅర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కళాశాలల్లో వృత్తివిద్యను అభ్యసిస్తే ఉజ్వల భవిత ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు అనిత, అధ్యాపకులు ప్రభాకర్ తదితరులు తెలిపారు. జిల్లా వృత్తివిద్యా అధికారి చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు కళాశాలకు చెందిన అధ్యాపకులు ఆరు బృందాలుగా ఏర్పడి బుధవారం పురపాలక, గ్రామీణమండలం, లేపాక్షి తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు వెళ్లి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు తిప్పేస్వామి, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు. పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులందరూ ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలని కోరారు.

హిందూపురం జిల్లా ఏర్పాటుకు డిమాండ్



ఉపతహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందిస్తున్న న్యాయవాదులు

హిందూపురంఅర్బన్, న్యూస్‌టుడే: హిందూపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలని బార్‌అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం ప్రదర్శనగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఉప తహసీల్దార్ మైనుద్దీన్‌కు వినతిపత్రం అందించారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు రామచంద్రారెడ్డి, ఇందాద్, శివశంకర్, శ్రీరాములు, శ్రీరామిరెడ్డి, సిద్ధు, రమేష్, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కళావతి, మనోహర్, రామకృష్ణారెడ్డి, సంపత్ తదితరులు మట్లాడుతూ హిందూపురం వ్యాపార, పారిశ్రామికంగా కేంద్రంగా గుర్తింపు పొందిందని, జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయటానికి అన్ని అర్హతలు ఉన్నాయని తెలిపారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు ఉప తహసీల్దార్ పేర్కొన్నారు.



స్టోర్ మేనేజర్స్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను

ప్రముఖ మొబైల్ కంపెనీలో "స్టోర్ మేనేజర్స్/సేల్స్ ఎగ్జిక్యూటివ్స్"గా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. **వేతనం: రూ.10,000/-.** పది/ఇంటర్/డిప్లొమా/డిగ్రీ అర్హత గల 19-25 సం॥లోపు అభ్యర్థులు **04.01.2018** (గురువారం)న **హోటల్ సాగర్ రెసిడెన్సీ**, పెనుగొండ రోడ్డు, హిందూపూర్ నందు జరుగు ఇంటర్వ్యూకు బయో-డేటా, మార్క్స్‌లిస్టు జిరాక్స్, ఆధార్ కార్డు మరియు 1 పాస్‌పోర్టు సైజు ఫోటో కాపీలతో హాజరు కాగలరు.

ఫోన్ నెం. 9100174444

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS





ధర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, ఉప్పల్, Hyd - 84980 27965.

HEALTH CARE

AYURVEDIC

సిగరెట్లు, మందు త్రాగడం మాన్పించడానికి ఆయుర్వేద మందులు లభించును. అమూల్య ఆయుర్వేద హాస్పిటల్, సెల్: 9440785957.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ప్రఖ్యాత జ్యోతిష్యులు శర్మగారిచే ఉద్యోగ, వ్యాపార, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటి వద్దనే పరిష్కారం. సమస్యవున్నవారు మాత్రమే సంప్ర॥. 9948831875.

REAL ESTATE

HOUSE FOR SALE

అపార్ట్‌మెంట్ ధరలకే ఇండిపెండెంట్ ఇండ్లు. తారు రోడ్లు, ఇరువైపుల చెట్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, నీటి వసతితో కూడిన సదుపాయాలతో పూర్తి వాస్తు మోడ్రన్ ఎలివేషన్స్‌తో 50 ఇండ్లు గృహసముదాయము, ATP. కళ్యాణదుర్గం రోడ్‌లో కలదు. 9063552577, 8978672705.

TO-LET

ఇండిపెండెంట్ హౌస్ 3 బెడ్‌రూము ఇల్లు బాడుగకు కావలెను. Rent: 15,000 నుండి 18,000 లోపు. తూర్పు, ఉత్తరం ఫేసు ప్రాధాన్యత. ఏరియాలు అరవింద్‌నగర్, రామ్‌నగర్, మారుతీనగర్, కోవూరునగర్, శ్రీనగర్ కాలనీ. సంప్ర॥ 9966641335.

JOBS

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail: irpinfratech@yahoo.in.

సుజాత హోటల్ నందు పనిచేయుటకు సూపర్‌వైజరు, బిల్‌రైటర్, ఆల్‌రౌండర్ క్లీనర్లు, స్టోరు కీపర్స్ కావలెను. Ph: 9492208779.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

శ్రీసత్యసాయిబాబా అకాడమి నందు వర్కుచేయుటకు బిజినెస్ ప్రమోటర్స్, రిసెప్షనిస్టు, ఫ్యాకల్టీలు కా॥ (సాప్ స్యాస్, ఆటోక్యాడ్, C++, జావా, ఒరాకిల్) Ph: 7675831587, 8790221889.

Bajaj Life Insurence నందు ఫుల్‌టైమ్ & పార్ట్‌టైమ్ ఉద్యోగాల కొరకు అన్ని మండలాల నుంచి అభ్యర్థులు కావలెను. వయస్సు 25 సం॥ నుండి 65 సం॥ వరకు Ph: 8019345996.

Wanted Cashier Sales Executive, Karigar. Walk in to Tanishq Jewellery, R.F.Road, Anantapur. 9441719143.

MAX ఇన్సురెన్స్ కంపెనీ నందు ఏజెంట్‌గా పనిచేయుటకు 25 సం॥ నుండి 60 సం॥ లోపు గృహిణులు మరియు రిటైర్డ్ అయినవారు కావలెను. జీతము: 5000+కమీషన్స్ ఇవ్వబడును. సంప్రదించండి. 7386356284.

బెంగుళూరు & మీ జిల్లాలో పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్, రూరల్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, లేడీ టెలికాలర్స్, హెల్పర్స్, ITI & డిప్లొమా ఆల్ ట్రేడ్స్ M/F కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. జీతం: 12-18,000. ✆ 91647 79321, 91646 58147.

మా కంపెనీలో పనిచేయడానికి నియోజకవర్గాల వారిగా మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. సంప్రదించండి: 7095484848/ 9618940094

Computer అనుభవం కలిగిన Administrater మరియు Floor Incharge/Production Manager కావలెను. ఏదేని Food Industry నందు అనుభవం కలిగిన వ్యక్తి తమ Resumeను 12-1-2018 తేదీలోపు ఈ క్రింది అడ్రస్సుకు పంపగలరు. అనుభవం తప్పనిసరి. (Rtd అయినవారు కూడా తమ Resumeను పంపగలరు.) Hasini Industries, B-11 & B-12. ఇండస్ట్రీయల్ ఎస్టేట్, బళ్లారి రోడ్డు, ATP.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ టెలిమార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు మావద్ద ఆల్ శారీస్, డ్రస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

FACULTY / TEACHERS

Wanted Teachers for High School - English-1, Maths-1. For Primary-3 No (Female). PET-1 No. (Male or Female) to work at Kadiri. Cont: 9347410386.



EENADU THE WAY CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ. 230/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
: వివరాలకు :
అనంతపురం : 9989997628, 8008709788
హిందూపురం : 8008001642, 9000766043
ధర్మవరం : 8008001769
గుంతకల్లు : 8008709787
తాడిపత్రి : 9989997628
కదిరి : 9000766043
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆరోగ్య ప్రచారానికి రూ.34.44 లక్షలు

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆరోగ్య ప్రచారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.34.44 లక్షలు మంజూరు చేసిందనీ.. ఈ నిధులను ఆయా పీహెచ్‌సీ వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్ల ఖాతాల్లో జమ చేసిందని బుధవారం డీఐవో డాక్టర్ పురుషోత్తం తెలిపారు. రోజూ జన్మభూమి జరిగే గ్రామాల్లో ఆరోగ్య బ్యానర్లు, కరపత్రాలు వంటి వాటికి ఆ నిధులను వ్యయం చేయాలన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా నిర్వహించాలని సూచించారు. ఒక్కో పంచాయతీకి రూ.2,500 ప్రకారం రూ.25,07,500 మంజూరు చేశారు. ఇక 12 నగర, పురపాలక, నగర పంచాయతీలకు రూ.9,32,500 ఇచ్చారు. అనంత నగరానికి రూ1.25 లక్షలు, పుట్టపర్తి, పామిడి నగర పంచాయతీలకు రూ.50 వేలు ప్రకారం. కదిరికి రూ.90 వేలు, గుత్తికి రూ.60 వేలు, గుంతకల్లుకు రూ.92,500, తాడిపత్రికి రూ.85 వేలు, కళ్యాణదుర్గంకు రూ.57,500, రాయదుర్గంకు రూ.75,500, ధర్మవరానికి రూ.లక్ష, హిందూపురానికి రూ.95 వేలు ప్రకారం మంజూరైంది. ఇప్పటికే రెండు రోజుల జన్మభూమి కార్యక్రమం ముగిసింది. ఇంకా బ్యానర్లు, కరపత్రాలను ముద్రించుకోలేదు. ఈ నిధులను సరిగా సద్వినియోగం చేస్తారా లేదా అన్నది అనుమానమే?.

2,770 మందికి చీరలు: జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలకు నాలుగేళ్ల తర్వాత చీరలు (యూనిఫాం) అందజేస్తున్నారు. జిల్లాలో 2,770 మందికి ఈ చీరలను ఇస్తున్నారు. ఒక్కొక్కరికి రెండ్రెండు ప్రకారం మొత్తం 5,440 చీరెలు జిల్లా కేంద్రానికి వచ్చాయి. వీరిలో ఇప్పటికే 3,448 చీరెలను క్షేత్ర స్థాయికి చేరవేశారు. మిగిలిన వాటిని గురువారానికి నిర్దేశిత పీహెచ్‌సీలకు సరఫరా చేస్తారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి ఈ యూనిఫామ్‌ను ధరించే ఆశా కార్యకర్తలు హాజరు కావాలి. ఈ చీరల నాణ్యత, వాటి వివరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ అనిల్‌కుమార్ పరిశీలించారు. ఎన్ని చీరలు వచ్చాయి. ఎన్నింటిని పంపారనే దానిపై ఆరా తీశారు.


చీరలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టపర్తి పర్యటనపై సత్యసాయి ట్రస్టు వర్గాలతో జాయింట్ కలెక్టర్-2 ఖాజా మొహిద్దీన్ చర్చించారు. బుధవారం ప్రశాంతి నిలయంలో ట్రస్టు సభ్యులు ఆర్.జె.రత్నాకర్, ప్రసాదరావుతో జేసీ-2, ఆర్డీవో రామ్మోహన్, ఎస్ఈ శ్రీనాథ్, డీఎస్పీ రామవర్మ, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి సీఎం పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు. సత్యసాయి మహాసమాధిని దర్శించుకొని, సత్యసాయి విద్యార్థుల క్రీడా సమ్మేళనాన్ని తిలకించి, సత్యసాయి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రూ.42 కోట్లతో నిర్మించిన పరిశోధనా కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఏజేసీ అధికారులతో కలిసి క్రీడా సమ్మేళనం జరిగే హిల్‌వ్యూ స్టేడియం, పరిశోధనా కేంద్రం, మహాసమాధిని దర్శించుకునే సాయికుల్వంత్ మందిరం, సత్యసాయి విమానాశ్రయాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలని జేసీ-2 అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పుట్టపర్తి నుంచి కొత్తచెరువు చెరువు వద్ద జలహారతి కార్యక్రమం వరకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువు కట్టపై సీఎం పర్యటించే అవకాశం ఉందని, తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ మురళీకృష్ణ, సీఐ రవికుమార్, డీఈ వెంకటసుబ్బయ్య, జేఈ బాలకాటమయ్య తదితరులు పాల్గొన్నారు.


ట్రస్టు సభ్యులతో చర్చిస్తున్న జేసీ-2, అధికారులు


మాట్లాడుతున్న ఏపీఎన్జీవో ప్రతినిధులు

పాత పింఛను విధానంతో మేలు

మారుతీనగర్ (అనంతపురం): ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంపై న్యాయ పోరాటం చేయడానికి 2018ని ఉద్యమ సంవత్సరంగా భావిస్తున్నట్లు ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వెంకట నరసయ్య పేర్కొన్నారు. బుధవారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, సంక్రాంతిలోపు ఉద్యోగులకు కరవు భత్యం చెల్లించకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. పదో వేతన సవరణ బకాయిలు వెంటనే విడుదల చేసి 11వ వేతన సవరణ కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పింఛన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 9న తలపెట్టిన నిరసనను ఉద్యోగులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సహాధ్యక్షుడు అలావుల్లా, నాయకులు గంగాధర్, గోవిందు పాల్గొన్నారు. పింఛన్ సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా వెంకట నరసయ్య, సభ్యులుగా ఉపాధ్యాయ సంఘ నాయకులు జిలాన్, రామన్న, ప్రభాకర్, కులశేఖర్‌రెడ్డి బీఎస్ఎన్ఎల్ రాజశేఖర్‌రెడ్డి, సీపీఎస్ సంఘం ప్రభాకర్ తదితరులతోపాటు.. ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వారిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

సుస్థిర ఆదాయంపై తర్ఫీదు అవసరం

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: సుస్థిర ఆదాయం వచ్చేలా డ్వాక్రా సంఘాల సభ్యులకు తగిన తర్ఫీదు ఎంతో అవసరం. ఆ దిశగా మా ప్రాజెక్టు ఇప్పటికే దశల వారీగా శిక్షణలు ఇస్తోంది. మరింత బలోపేతం చేసేందుకు తగిన సహకారం అందించాలని డీఆర్‌డీఏ-వెలుగు పీడీ కేఎస్ రామారావు పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో టాటా కంపెనీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. బెంగళూరు కార్యాలయానికి చెందిన మార్విన్ జోసెఫ్, హర్షల్ చంద్, ఫయాజ్ హలీమ్, శివప్రసాద్‌తో కూడిన బృందం క్షేత్ర స్థాయిలో పర్యటించింది. క్షేత్ర స్థాయిలో ఏమేం అధ్యయనం చేశారు. గమనించిన అంశాలపై పీడీని కలిసి చర్చించారు. పీడీ మాట్లాడుతూ, కదిరి ప్రాంతంలో పది మండలాల్లో నిస్సహాయ మహిళలకు జీవనోపాధుల కల్పన కోసం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. వీటి ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. అంతేకాకుండా సుస్థిర ఆదాయం ఒనగూరేలా మరిన్ని పథకాలు అమల్లో ఉన్నాయి. అయితే శిక్షణ చాలా అవసరమన్నారు. టాటా ప్రతినిధులు మాట్లాడుతూ, విలువ మదింపు-విలువ పెరుగుదల ఆధారంగా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో మరికొన్ని రోజులు తిరిగి తగిన అధ్యయనం చేస్తామన్నారు. పీఎంలు నరసయ్య, రాధారాణి, డీపీఎంలు రామ్మోహన్, గంగాధర్, అన్నపూర్ణ, ఏపీఎంలు మల్లికార్జున, రాజశేఖర్, అరుణ, జండర్ లలిత, సుదర్శన్ రాజు తదితరులు పాల్గొన్నారు.


టాటా ప్రతినిధులతో చర్చిస్తున్న పీడీ

5న టీటీడీసీలో ఉద్యోగ మేళా

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఈనెల 5న ఉదయం 10 గంటలకు టీటీడీసీ ఆవరణలో ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నామని డీఆర్‌డీఏ-వెలుగు పీడీ రామారావు తెలిపారు. బెంగళూరుకు చెందిన నవతా రవాణా సంస్థ నాలుగు రకాల ఉద్యోగాలను భర్తీ చేస్తోంది. క్లర్క్ అధికారి, సహాయ మేనేజర్, డ్రైవర్, క్లీనర్ పోస్టులకు అర్హుల ఎంపిక ఉంటుంది. 19-40ఏళ్ల మధ్య వయసు, పది, ఇంటర్, డిగ్రీ, పీజీ దాకా విద్యార్హత, రెండేళ్ల అనుభవం ఉండాలి. నెలవారీ వేతనం రూ.8,800 నుంచి రూ.34 వేలు దాకా ఉంటుంది. ఓటీ గంటకు రూ.70 ఇస్తారు. రాయితీతో భోజన వసతి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీడీ చెప్పారు.

వల్లకాడు.. వల్ల కాదు!

- జిల్లా జనాభా: 40,81,148
- మొత్తం కుటుంబాలు: 11,91,597
- పంచాయతీలు: 1,003
- ఆవాసాలు: 3,352
- సమస్యల శ్మశానవాటికలు: 2,500
- అధికారులు గుర్తించినవి: 181
- పనులు జరుగుతున్నవి: 77
- పనులు పూర్తిచేసినవి: ఒకటి
- దహనవాటికకు కేటాయించిన నిధులు: రూ.35 లక్షలు
- మొత్తం నిధుల అంచనా: రూ.13.90 కోట్లు
- పథకం: ఉపాధి హామీ

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన కొద్దిపాటి స్థలం కూడా కరవైంది. కొన్ని చోట్ల దహన వాటికలు, శ్మశాన వాటికల స్థలాలన్నీ రియల్ వ్యాపారులు ఆక్రమించేశారు. ఆక్రమణల్లో చిక్కుకోవడం, అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పట్టింపులేనితనంతో మరుభూములు కనుమరుగవుతున్నాయి. చనిపోయిన వారి అంత్యక్రియలు నిర్వహించేందుకు కనీస సదుపాయాలు సైతం కరవయ్యాయి. స్థలాలు లేక వంకలు, వాగులు, ఏటిగట్లపైనే మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తుండటం శోచనీయం.

ఇబ్బందుల దారిలో...

ఇప్పటికీ చాలా గ్రామాల్లో మరుభూమికి వెళ్లేందుకు సరైన దారులు లేక శ్రమపడాల్సి వస్తోంది. వర్షాకాలం వచ్చిందంటే మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మృతదేహాలకు అంత్యక్రియలు చేయాలంటే బంధువులు నరకయాతన తప్పటం లేదు. వీటి అభివృద్ధికి ప్రభుత్వం చొరవచూపుతున్నా.. క్షేత్రస్థాయిలో అధికారుల మధ్య కొరవడిన సమన్వయంతో మరుభూములకు మహర్దశ ఒట్టి మాటగానే మిగిలిపోతోంది. జిల్లాలో 181 శ్మశానవాటికల అభివృద్ధికి సుమారు రూ.13.90 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనాలు తయారు చేసినా జిల్లాలో కేవలం ఒక్కటి కూడా పూర్తిస్థాయి అభివృద్ధికి నోచుకోకపోవడం గమనార్హం. స్థలాల కేటాయింపు విషయంలో రెవెన్యూ అధికారులు, ఉపాధి హామీ అధికారుల మధ్య కొరవడిన సమన్వయం శ్మశానవాటికల అభివృద్ధికి శాపంగా మారింది. మరుభూముల అభివృద్ధికి 'స్వర్గపురి' పేరుతో ప్రవాసాంధ్రులు కూడా ముందుకు రావాలని ప్రభుత్వం పిలుపునిచ్చినా ఆశించిన ప్రయోజనం చేకూరలేదు.

కల్పించాల్సిన సౌకర్యాలివీ..

శ్మశానవాటికల్లో ఉపాధి నిధులతో ఏయే పనులు చేపట్టాలో ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు విడుదల చేసింది.

- ఒక్కో శ్మశానవాటిక అభివృద్ధికి ఉపాధి హామీ ద్వారా ఇచ్చే రూ.ఏడు లక్షల నిధులను అంత్యక్రియలు చేసే సమయంలో నీడ కోసం షెడ్డు వెచ్చించాలి.
- దుస్తులు మార్చుకునేందుకు మరో షెడ్డు కూడా ఈ నిధులతో నిర్మించుకోవచ్చు.
- ప్రధాన ద్వారంతో పాటు చుట్టూ బయోఫెన్సింగ్.. లోపల చెట్ల పెంపకం, కూర్చునేందుకు బల్లలు ఏర్పాటు చేయాలి.
- దారులు లేని మరుభూములకు రోడ్డు కూడా వేయొచ్చు.
- 14వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతి శ్మశానవాటికలో అభివృద్ధి పనులకు రూ.మూడు లక్షల వరకు వెచ్చించే వెసులుబాటు కల్పించారు.
- శ్మశానవాటికలో నీటితొట్లతో పాటు ఇతర సదుపాయాలు కల్పించుకునేందుకూ ప్రభుత్వం వీలు కల్పించింది.

తీవ్ర ఇబ్బందిగా మారింది

- పుల్లయ్య, వి.పెండేకల్లు, యాడికి మండలం



పెండేకల్లు జలాశయ నిర్మాణంలో భాగంగా ఆ గ్రామం వదిలి యాడికి మండలంలోని వి. పెండేకల్లులో పునరావాసం పొందాం. ఇక్కడ మా గ్రామ అవసరాలకు ఉపయోగపడేలా శ్మశాన వాటికకు రెండెకరాల స్థలం కేటాయిస్తామని, ప్రహరీ నిర్మిస్తామని చెప్పిన అధికారులు ప్రస్తుతం ఆ ఊసే ఎత్తడం లేదు. దీంతో విధిలేని పరిస్థితిలో కి.మీ. దూరంలో ఉన్న వంకలోనే మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించుకోవాల్సిన దుస్థితి. వంక పారినప్పుడు మృతదేహాల ఆనవాళ్లు బయటపడే ఇబ్బంది ఉందని ఉన్నతాధికారులు మా గ్రామానికి వచ్చినప్పుడు చెప్పినా పట్టించుకోవడం లేదు.



చిలమత్తూరు మండలం కొడికొండలో రూపుదిద్దుకున్న ఈ శ్మశానవాటిక నిర్మాణంలో భాగంగా రూ.8.73 లక్షల సామగ్రి, రూ.1.27 లక్షలు ఉపాధి కూలీలకు వెచ్చించినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ముస్లిం మైనార్టీ శ్మశానవాటికకు ప్రత్యేక అభివృద్ధి నిధులు, ఉపాధి హామీ నిధులు కలిపి రూ.10 లక్షలు వెచ్చిస్తూ ప్రహరీ మాత్రమే నిర్మిస్తున్నట్లు 2016 నవంబరులో ఎమ్మెల్యే బాలకృష్ణ శంకుస్థాపన చేసిన శిలాఫలకం చెబుతోంది. ఇక్కడ ఇంత చేసినా నీటి వసతి లేకపోవడం విశేషం. ఇక శ్మశాన వాటికలో పెంచుకున్న చెట్లనీడనే ఇక్కడ ఆ కొద్ది సేపు సేదతీరాల్సి వస్తోంది. జిల్లాలో గుర్తించిన 181 శ్మశానవాటికల్లో ఇక్కడ మాత్రమే ప్రహరీ అయినా నిర్మించారు.

వాటికల అభివృద్ధిపై దృష్టి సారిస్తాం

- మలోల, ఆర్డీవో, అనంతపురం



క్షేత్రస్థాయిలో రెవెన్యూ, ఎన్ఆర్ఈజీఎస్ అధికారుల సమన్వయంతో శ్మశానవాటికలను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటాం. స్థలాల కేటాయింపుపైనా దృష్టి సారిస్తాం. శ్మశాన వాటికల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలూ చొరవ తీసుకొని సహకరిస్తే బాగుంటుంది.

పద్ధతి పక్కనెట్టు.. పక్కాగా టెండరెట్టు!

(మొదటి పేజీ తరువాయి)

రాంనగర్‌లో కొత్త నిర్మాణాల కూల్చివేతల అంశం. రాంనగర్ వంతెన నిర్మాణం నేపథ్యంలో ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేశారు. ఈ నేపథ్యంలో రైల్వేలైన్ దాటాక ఉన్న మున్సిపల్ దుకాణాలను ఏడెనిమిది నెలల కిందట కూల్చేశారు. అక్కడ సర్వీస్ రోడ్డు వేశారు. సర్వీస్ రోడ్డుకు ఆనుకొని డ్రైనేజీ కూడా నిర్మించారు. అయితే మూడు నెలల కిందట ఆ దుకాణాలు కూల్చేందుకు కొత్తగా టెండర్లు పిలిచారు. దాదాపు రూ.6.5 లక్షల అంచనా వ్యయంతో ఈ టెండర్లు పిలవగా.. ముందుగా మాట్లాడుకున్నట్లు ఓ గుత్తేదారు సంస్థకు అంచనా వ్యయం కంటే అధిక మొత్తానికి పనులు దక్కేలా ప్రణాళిక వేసుకున్నారు. ఆ గుత్తేదారు సంస్థతోపాటు, మరొక సంస్థను డమ్మీగా టెండరు వేయిస్తే సరిపోతుందని భావించారు. అయితే అనూహ్యంగా మూడో సంస్థ టెండరు దాఖలు చేసింది. అది కూడా అంచనా వ్యయం కంటే దాదాపు 14 శాతం తక్కువ మొత్తానికి టెండరు వేసింది. ఇదంతా ఆన్‌లైన్ టెండర్లు కావడంతో ఆ మూడో సంస్థకు టెండర్లు ఖరారయ్యాయి. మరోవైపు ఆ గుత్తేదారు సంస్థ కూడా పని చేసేందుకు ఒప్పందం చేసుకొని, కొంత మొత్తం డిపాజిట్ కూడా జమచేసినట్లు తెలిసింది. అయితే ఎక్కడ దుకాణాలు కూల్చాలో చూపాలంటూ ఇంజినీర్లను అడిగితే.. ఇంత వరకు ఇంజినీర్ల నుంచి బదులు లేదు. ఇదిలా ఉండగా, ఇప్పుడా గుత్తేదారును కొందరు నాయకుల ద్వారా ఒప్పించి, ఆ టెండరును రద్దు చేసి, మళ్లీ టెండరు పిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈసారి గతంలో అనుకున్న గుత్తేదారుకు పని దక్కేలాచేసి.. గతంలో జరిగిపోయిన పనికి ఉన్న నిధులను జేబులో వేసుకోవాలని చూస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఆ మూడు పనుల్లోనూ అంతే...

అనంతపురం నగర పరిధిలోనే మరో మూడు పనుల విషయంలోనూ ఇటువంటి తంతే జరిగింది. పనులు చేసేసిన తర్వాత టెండర్లు పిలవగా ఇందులోనూ చిత్రవిచిత్రాలు జరిగాయి. అసలేం జరిగిదంటే.. గత ఏడాది ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి చంద్రబాబు పామిడిలో జరిగిన నీరు-చెట్టు సభకు హాజయ్యారు. ఆ తర్వాత హెలికాప్టర్‌లో అనంతపురం శివారులోని శిల్పారామం చేరుకొని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన గుత్తిరోడ్డులో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో నీటి సంఘాల అధ్యక్షులతో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ పర్యటన నేపథ్యంలో గుత్తిరోడ్డులో రహదారి భద్రత కింద కొన్ని పనులు చేశారు. ఇవన్నీ అప్పుడే జరిగిపోయాయి. సీఎం రాక సందర్భంగా అప్పటికప్పుడు టెండర్లు పిలవడం సాధ్యమయ్యే అవకాశం లేకపోవడంతో ముందే పనులు చేశారని అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత వీటికి మే, జూన్‌లో టెండర్లు పిలిచారు. దాదాపు మూడు పనులకు రూ.18 లక్షలకు పైగా అంచనా వ్యయంతో టెండర్లు పిలవగా, రెండు గుత్తేదారు సంస్థలు అంచనా వ్యయం కంటే అధిక మొత్తానికి టెండర్లు దాఖలు చేయగా, మరో సంస్థ అంచనా కంటే తక్కువ మొత్తానికి టెండరు దాఖలు చేసింది. దీంతో ర.భ.శ. ఇంజినీర్లు, పనులు తమకే వస్తాయనుకున్న గుత్తేదారులు కంగుతిన్నారు. అనూహ్యంగా ఆ టెండర్లను రద్దు చేశారు. వాస్తవానికి నగదు బిడ్ తెరిచిన టెండర్లను రద్దు చేయకూడదని నిబంధనలు చెబుతున్నాయి.

తూచ్.. మా రహదారి కాదు!

అంచనా వ్యయం కంటే తక్కువ మొత్తానికి టెండరు వేసినా సరే పనులను రద్దు చేయడంతో గుత్తేదారు సంస్థ ఇదేంటని. ర.భ.శ. ఇంజినీర్లను ప్రశ్నించింది. సరైన సమాధానం రాకపోవడంతో సహ చట్టం కింద సమాచారం కోరింది. ఆ రహదారి తమ పరిధిలో లేదనీ.. జాతీయ రహదారుల విభాగం పరిధిలోకి వెళ్లిందనీ.. అందుకే టెండర్లు రద్దు చేశామంటూ బదులిచ్చారు. వాస్తవానికి జాతీయ రహదారుల విభాగంలో ఉన్న రహదారికి, ర.భ.శ. ఇంజినీర్లు టెండర్లు ఎలా పిలిచారనేది కూడా ఇక్కడ ప్రశ్నార్థకమే. ఇక ర.భ.శ. ఇంజినీర్ల సమాధానంలో లొసుగు ఉందని గుర్తించిన గుత్తేదారు సంస్థ, జాతీయ రహదారుల విభాగానికి కూడా సహ చట్టం కింద సమాచారం కోరింది. దీంతో జాతీయ రహదారుల విభాగం ఇంజినీర్లు.. ఆ రహదారి తమ పరిధిలోకి రాలేదనీ.. రెగ్యులర్ ర.భ.శ. పరిధిలోనే ఉందంటూ అసలు నిజాన్ని చెబుతూ సమాచారం ఇచ్చారు. మొత్తానికి ఆ తర్వాత నుంచి ఇప్పటి వరకు ఈ పనులకు మళ్లీ టెండర్లు పిలవలేక, ఏం చేయాలో అర్థం కాక అంతా మౌనంగా ఉన్నారు.

ఈనాడు–ఈటీవీ

ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 2, 2018 విజేతలు

1. సి.హెచ్ జ్యోతి నిఖిల, జగ్గయ్యపేట; 2. వి. రమ్య, మధిర; 3. కె.పద్మ భారతి, యలమంచిలి; 4. ఎస్. శైలజ, జగ్గయ్యపేట; 5. కె. పూజిత, చిలకలూరిపేట; 6. డి. నాగయశస్వి, వైజాగ్; 7. దుర్గా స్రవంతి, కనుమోలు, కృష్ణా; 8. కె.వి. లావణ్య, బుచ్చిరెడ్డి పాలెం; 9. సి.హెచ్. సంధ్యారాణి, చీరాల; 10. శైలజ, రామదుర్గం, బళ్లారి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.




క్లిక్... క్లిక్....

మీకో దండం.. మారకుంటే ఉండం!

బాబూ.. నీకో దండం.. అందరూ వచ్చారా.. ఇంకెవరినన్నా ఇంటి దగ్గర వదిలి వచ్చావా? ఎంత చెప్పినా ఇలా చేస్తే ఎట్లప్పా.. మీ మంచికే కదా చెప్పేది.. మారండప్పా.. మారండని ఆ పోలీసు ఉన్నతాధికారి చేతులెత్తి మరీ మొక్కారిలా. ఉరవకొండ-అనంతపురం రహదారిపై బుధవారం వాహన తనిఖీలు చేస్తున్న ఏఎస్సై మహేంద్రకు ఓ వాహన చోదకుడు ఇలా సకుటుంబ సపరివారంగా ద్విచక్ర వాహనంపై ఎదురవడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిమితికి ప్రయాణం చేసే తీరు మారకుంటే ఎవరమూని ఉండమని తెలిపారు. ఆపై కొందరిని దించి ఇతర వాహనంలో ఎక్కించారు. చోదకుడికి జరిమానా విధించి పంపారు.

- న్యూస్‌టుడే, ఉరవకొండ



శ్రద్ధాంజలి

మంచికి మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మా తండ్రి గారు కీ॥శే॥ శ్రీ మాలపాటి గోపాల్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.. శోకతప్త హృదయాలతో..

భార్య: మాలపాటి కమలమ్మ

కుమారుడు: మాలపాటి సతీష్

కుమార్తెలు: - అల్లుళ్ళు:

పద్మజ - డి.ప్రభాకర్‌నాయుడు

శశికళ - వి.విశ్వనాథ్

మనుమలు, మనుమరాళ్ళు, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ శ్రీ మాలపాటి గోపాల్ గారు

జననం: 2-4-1952 మరణం: 23-12-2017

తగ్గుపర్తి గ్రా॥, బెళుగుప్ప మం॥

గమనిక: తేది 4-1-18 గురువారం మా స్వగృహం తగ్గుపర్తి గ్రా॥, బెళుగుప్ప మం॥ నందు జరుగును. సెల్: 9492324986

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
జలవనరుల శాఖ

ఇ ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు - క్యాటగిరి - డి

1. టెండర్ నోటీసు నెం. : 56/2017-18 తేది: 14-12-2017
   పని పేరు : అనంతపురము జిల్లాలోని పి.ఏ.బి.ఆర్. కుడికాలువ కి.మీ. 40.750 మరియు కి.మీ. 41.225 యస్.పి. దగ్గర మరియు కి.మీ. 42.600 నుండి కి.మీ. 42.900 వద్ద కోర్ వాల్ నిర్మాణము.
   పని సుమారు విలువ: రూ. 26.76 లక్షలు.
2. టెండర్ నోటీసు నెం. : 57/2017-18 తేది: 14-12-2017.
   పని పేరు: అనంతపురము జిల్లాలోని పి.ఏ.బి.ఆర్. కుడికాలువ కి.మీ. 42.500 నుండి కి.మీ. 42.700 వరకు సైడ్ వాల్ నిర్మాణము.
   పని సుమారు విలువ: రూ॥ 26.40 లక్షలు.
3. టెండర్ నోటీసు నెం.: 58/2017-18 తేది: 14-12-2017.
   పనిపేరు: అనంతపురము జిల్లాలోని పి.ఏ.బి.ఆర్. కుడికాలువ కి.మీ. 42.700 నుండి కి.మీ. 42.900 వరకు సైడ్ వాల్ నిర్మాణము.
   పని సుమారు విలువ: రూ. 28.41 లక్షలు.
4. పని పద్ధతి : ఎల్.యస్.ఓపెన్ క్యాటగిరి
5. టెండరు షెడ్యూల్ లభ్యమగు తేది మరియు సమయము : 01-01-2018 ఉ॥ 11.00 గం॥ల నుండి 08-01-2018 మ॥ 3.00 గం॥ల వరకు
6. టెండరు షెడ్యూల్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయము (ఆన్‌లైన్) : 08-01-2018 సా॥ 5.00 గం॥ల వరకు.
7. మిగతా వివరములకు: www.tender.apeprocurement.gov.in గల వెబ్‌సైట్‌లో చూడగలరు.

యం.సురేంద్రరెడ్డి, పర్యవేక్షక నిపుణులు,
తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ వలయం, అనంతపురము.

సంఘటితం.. సమాజ హితం

● ప్రజారోగ్యం కోసం సేవా కార్యక్రమాలు ● విద్యార్థుల ప్రతిభ వెలికితీతకు కృషి ● విస్తృతంగా లయన్స్ సేవలు

న్యూస్‌టుడే, రాయదుర్గం

ఆదర్శం

వ్యక్తి కంటే సంఘటిత శక్తే గొప్ప. ఒకరు చేయలేనిది నలుగురు కలిస్తే చేయడం సులభం. రాయదుర్గానికి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ రాయదుర్గం సిటిజన్స్ సభ్యులు సంఘటితమై ప్రజా సేవ చేస్తున్నారు. వివిధ హోదాల్లో ఉన్న అధికారులు, పట్టణానికి చెందిన వ్యాపారులు, సామాజిక సేవా కార్యకర్తలు ప్రజా సేవలో పునీతులవుతున్నారు. 2000లో పట్టణంలో వివిధ రంగాలకు చెందిన యువత లయన్స్ క్లబ్ ఆఫ్ రాయదుర్గం సిటిజన్స్‌గా ఏర్పడి ప్రజాసేవలో పేరు, ప్రతిష్ఠలు పొందారు. వ్యక్తిగత సొమ్ము అప్పుడప్పుడు దాతల విరాళాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజారోగ్యం కోసం తరచూ వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, గన్యా, డెంగీ వ్యాధులకు హోమియో మందుల పంపిణీని చేపట్టారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాసరచన, వక్తృత్వ, క్రీడా పోటీలు నిర్వహించడంతోపాటు విద్యాలయాలకు వసతులు కల్పిస్తున్నారు. లయన్స్ క్లబ్ సభ్యులను ఆదర్శంగా తీసుకుని ఎందరో సామాజిక సేవ వైపు ఆకర్షితులవుతున్నారు.



వైద్య శిబిరంలో రోగికి ఈసీజీ పరీక్షలు

లయన్స్ చేపట్టిన సేవాకార్యక్రమాలు

- డెంగీ బారినుంచి ప్రజలను కాపాడేందుకు గత ఏడాది ఉచితంగా దోమతెరలు పంపిణీ చేశారు. దోమల నివారణకు మురుగు కాలువలను శుభ్రం చేసి క్రిమిసంహారక మందుల పిచికారీ చేశారు.
- గుండె జబ్బుల నిర్ధరణ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి ఎన్టీఆర్ వైద్య సేవా కార్యక్రమం ద్వారా ముగ్గురికి గుండె శస్త్ర చికిత్సలు, 14 మందికి స్టెంట్‌లు, 40 మందికి యాంజోగ్రామ్, 200 మందికి ఎకో, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు.
- గుమ్మఘట్టలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించి 120 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించారు.
- కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు నేత్ర పరీక్షలు చేయించి 22 మందికి కళ్లద్దాల పంపిణీ, అక్కడే దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన దంత చికిత్సలు చేయించారు.
- రాయదుర్గం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో థైరాయిడ్ పరీక్షలు, చికిత్సలు అందించారు.
- నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి గ్రంథాలయాలకు పోటీ పరీక్షల పుస్తకాలు అందజేశారు.
- స్వాతంత్ర్య, బాలల దినోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం, విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ తదితర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రశంసలు పొందారు.
- సామాజిక సేవా కార్యక్రమాలను అధికంగా నిర్వహించినందుకు జిల్లాలోనే ఉత్తమ లయన్స్ క్లబ్‌గా గుర్తింపు పొందింది. ఈ సంఘం అధ్యక్షులుగా ఆర్.సత్యనారాయణ, కార్యదర్శిగా అబ్దుల్ ఖాలిక్, కోశాధికారిగా పేర్మిసత్యనారాయణ, రీజినల్ ఛైర్మన్లుగా గతంలో శ్రీనివాసులు, శంకర్‌బాబులు, శిబిరాల ఛైర్మన్‌గా పి.ధనార్జునలు తదితరులు కొనసాగుతున్నారు.



డెంగీ ప్రబలిన సందర్భంగా ప్రజలకు దోమతెరల పంపిణీ

సమాజసేవలోనే సంతృప్తి



ఇతరులకు సేవ చేయటంలో పొందే తృప్తి వర్ణించలేము. లయన్స్ క్లబ్ ద్వారా విద్యార్థులు, ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి కంటి చూపు ఆరోగ్యాన్ని కల్పించాం. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు వివిధ రకాల పోటీలను నిర్వహించాం. లయన్స్ సేవలను గ్రామాలకు కూడా విస్తరిస్తున్నాం.

- ఆర్.సత్యనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, రాయదుర్గం

ఆదుకోవడానికి ముందుంటాం..




ప్రజాసేవకు అహర్నిశలు కృషి చేస్తాం. ఎక్కడ ఏ ఆపద జరిగినా ఆదుకోవటానికి లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉంటుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు లబ్ధిపొందేలా వారిని చైతన్యపరుస్తాం. ప్రజారోగ్యం కోసం పాటుపడతాం. సమాజసేవకు సమయం, డబ్బు వెచ్చించి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాం.

- అబ్దుల్ ఖాలిక్ కార్యదర్శి, లయన్స్‌క్లబ్, రాయదుర్గం

పల్లె సీమలకు ప్రగతి నక్షత్రాలు

న్యూస్‌టుడే, పుట్టపర్తి గ్రామీణం



పల్లెల్లో ప్రగతికి అడుగులు పడుతున్నాయి. నిర్దేశిత కార్యక్రమాలు అమలైతే ప్రగతి వేగం అందుకుంటుంది. పల్లెలను ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తున్నారు. పల్లెల్లో చేపట్టే అభివృద్ధి పనులకు, సాధించిన ప్రగతికి నక్షత్ర గుర్తులను ఇవ్వనున్నారు. ఇలా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఏడు అంశాలను ప్రామాణికంగా తీసుకుని ప్రగతి ప్రాతిపదికన ఒక్కో నక్షత్ర గుర్తును కేటాయిస్తారు. సాధించిన అభివృద్ధి పనులకు నక్షత్రాల గుర్తులను ఇస్తూ పల్లెల్లో సంపూర్ణ మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా కార్యాచరణను రూపొందిస్తున్నారు.

ప్రగతి సాధనను బట్టి నక్షత్రాల కేటాయింపు

స్టార్‌లకు అనుగుణంగా లక్ష్యాలను నిర్దేశించారు. నిర్దేశించిన ప్రమాణాలను సాధిస్తున్న కొద్దీ స్టార్‌లు పెరిగేలా కార్యాచరణ రూపొందించారు. అంతిమంగా అన్ని గ్రామాలు ఏడు స్టార్‌లు సాధించడమే ప్రస్తుత కార్యక్రమ ఉద్దేశం. దీనిలో పీఆర్, ఇంజినీరింగ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వ్యవసాయ, విద్యుత్తు శాఖలు ఇలా పల్లెల పరిపాలనతో అనుసంధానమైన ప్రతి శాఖ తనవంతు పని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆయా మండలాల పంచాయతీరాజ్ విస్తరణాధికారులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు. జిల్లాలో 1003 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ కార్యక్రమం అమలు నేపథ్యంలో అన్ని పంచాయతీల్లో అభివృద్ధి ఊపందుకోనుంది. పంచాయతీల మధ్య ఆరోగ్యకర పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి.

ప్రాధాన్యం ఇచ్చే అంశాలివే..

ప్రతి ఇంటికి విద్యుత్ వంటగ్యాస్: గ్రామ పంచాయతీలో ప్రతి ఇంటా వంటగ్యాస్, విద్యుత్తు సౌకర్యం, వీధి దీపాల స్థానంలో ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేస్తే ఒక స్టార్‌ను చేరుకున్నట్లు.

రక్షిత నీటి సరఫరా, ఆరోగ్యం: పంచాయతీలో ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించాలి. వారి నివాస ప్రాంతాలకు తాగునీరు చేరాలి. దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చుకునే పరిస్థితి ఉండకూడదు. దీంతోపాటు వ్యాధుల నివారణ, మంచి ఆరోగ్యం అందించగలగాలి. వైద్య ఖర్చులు తగ్గించే విధానాలు, వసతులు అందుబాటులో ఉండాలి. ఇవన్నీ ఏర్పాటు చేస్తే మరొక స్టార్ వస్తుంది.

సంతృప్తి చెందేలా పారిశుద్ధ్యం: పంచాయతీల్లో ప్రజలు మెచ్చుకునేలా సంపూర్ణ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. చెత్తసేకరణ, వాటి నిర్వహణ, ఇంటింటికి మరుగుదొడ్లు, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్పు, ఇవి ఈ విభాగంలోని కీలక అంశాలు. వీటికి ఒక స్టార్.

మౌలిక సదుపాయాలు: గ్రామాల్లో అంతర్గత, అనుసంధానం రోడ్లు చక్కగా వినియోగానికి అనువుగా నిర్మించడం. పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు పక్కా భవనాల్లో నిర్వహించడం, ఇంకుడు గుంతల ఏర్పాటు వాటి వినియోగం, శ్మశాన వాటికల అభివృద్ధి వంటి వాటికి మరో స్టార్.

హరిత గ్రామాలు: ప్రతి ఇంటా పెరటి మొక్కలు, రోడ్ల వెంట పచ్చదనం, పంచాయతీ ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచడం, గ్రామీణ నర్సరీ, ఉద్యానవనం అందుబాటులో ఉండటం. వీటిని అందుబాటులోకి తీసుకువస్తే ఒక స్టార్ వస్తుంది.

ప్రతి కుటుంబానికి రూ.10 వేల ఆదాయం: ప్రతి పేద మహిళ పొదుపు సంఘంలో ఉండేలా చూడటం. వారికి విభిన్న అంశాలపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పించడం. తగిన సదుపాయాలు కల్పించి ఆదాయం సంపాదించేలా చేయటం. దీనిలో ప్రగతి సాధిస్తే స్టార్ కలిసొస్తుంది.

సహజ వనరులు పక్కా నిర్వహణ: పంచాయతీల్లో సహజ వనరులను కాపాడటం, సద్వినియోగ పర్చడం. నీటి కుంటల నిర్మాణం, వాన నీటిని ఒడిసి పట్టడం, నీటి వృథాను అరికట్టడం వంటి కార్యక్రమాలు స్టార్ తెచ్చుకోవడానికి దోహదపడతాయి.

❒ ఏడు అంశాలకు ప్రాధాన్యం

❒ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

అభివృద్ధి దిశగా పంచాయతీలు



ఈ కార్యక్రమం అమలుతో జిల్లాలోని పంచాయతీలు అభివృద్ధిపరంగా ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తుంది. ఆ మేరకు అంశాల వారీగా అభివృద్ధి పనులు చేపడితే ప్రగతి దిశగా పంచాయతీలు అడుగులు వేస్తాయి. ఇప్పటికే కార్యక్రమ అమలుపై డిసెంబరు 15న కమిషనర్, సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు జరిగాయి. త్వరలో మండల స్థాయిలో నిర్వహిస్తాం. దశల వారీగా అన్ని పంచాయతీలను ఏడు నక్షత్రాల స్థానంలో నిలపడానికి చర్యలు తీసుకుంటాం. – సుధాకర్‌రెడ్డి, డీపీవో

భవితను మలిచారు.. విజేతగా నిలిచారు



దేశంలోనే తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ రంగంలో ఉత్తమ సేవలందించిన పలువురు ఉపాధ్యాయినులను ప్రభుత్వం ఘనంగా సన్మానించి సత్కరించింది. బుధవారం విశాఖపట్నంలో సర్వశిక్ష అభియాన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉపాధ్యాయినులకు పురస్కాలు అందజేశారు. ఈ పురస్కారం కింద రూ.10 వేలు నగదు, ట్యాబ్, బంగారు పతకం, పంచరత్నాల ప్రశంసాపత్రం అందించారు. పురస్కారం అందుకున్న ఉపాధ్యాయినుల అంకితభావంపై కథనం.

❒ పలువురికి సావిత్రిబాయిపూలే అవార్డులు

❒ ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయినులు

రెట్టించిన ఉత్సాహంతో విధులు

వెంకటాపురం (బుక్కరాయసముద్రం), న్యూస్‌టుడే : మండలంలోని వెంకటాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని విజయలక్ష్మికి సావిత్రి బాయిపూలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు వరించింది. జిల్లాలోని నల్లమడ మండలానికి చెందిన విజయలక్ష్మి 1996లో ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టారు. ఆమె 2012లో నార్పల మండలంలో కస్తూరిబా విద్యాలయం ఎస్‌వోగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ వినూత్న రీతిలో విద్యాబోధన ప్రారంభించారు. గ్రామాలకు వెళ్లి బడిమానిన బాలికలను గుర్తించి వారికి చదువు విలువ తెలియజేసి వారిని బడిలో చేర్పించారు.

కస్తూరిబా విద్యార్థులు వివిధ అంశాల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో బహుమతులు పొందేలా తీర్చిదిద్దారు. అనంతరం ఆమె తరిమెల, ప్రస్తుతం వెంకటాపురం ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తూ ఎన్‌సీసీ ఆఫీసర్‌గా విద్యార్థులకు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇస్తున్నారు. స్వచ్ఛ భారత్, మొక్కల పెంపకంపై మొగ్గ చూపేలా విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. బోధనకే పరిమితం కాకుండా వివిధ అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దినందుకు ఆమె గతంలో ప్రభుత్వం మదర్‌థెరిసా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు, విద్యాలయ ఉత్తమ ఎస్‌వో అవార్డు, తాజాగా సావిత్రిబాయి పూలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డుతో సత్కరించింది. 'అంకిత భావంతో విధులు నిర్వహిస్తే గుర్తింపు లభిస్తుంది. పురస్కారాలు వరిస్తాయి. అవార్డు వచ్చిన ఆనందంలో రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వహిస్తా.' అని విజయలక్ష్మి 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విజయలక్ష్మి

దివ్యాంగుల సేవకు ప్రతిఫలం..

శింగనమల, న్యూస్‌టుడే : మాటలు రాని.. అవయవ లోపంతో కదలేని స్థితిలో ఉన్న ఆ చిన్నారుల కన్నీటిని తుడుస్తూ... అవయవ లోపం శాపం కాదని మనోధైర్యం నింపుతూ.. ఆత్మవిశ్వాసం కలిగిస్తున్నారు ఐఈఆర్‌టీ అక్కమ్మ. ఫిజియోథెరపీ ద్వారా వారి లోపాన్ని సరి చేస్తామని విశ్వాసం కలిగిస్తున్న ఆమె శ్రమకు ప్రతిఫలం లభించింది. దివ్యాంగులైన చిన్నారులతో కలిసి ఆట, పాటలతో ఆలరించిన అక్కమ్మ సేవలను ప్రభుత్వం గుర్తించింది. శింగనమల భవిత కార్యాలయంలో ఐఈఆర్‌టీ అక్కమ్మ బుధవారం విశాఖపట్నంలో సావిత్రిబాయి అవార్డును అందుకొన్నారు. గత ఏడేళ్లుగా ఆమె దివ్యాంగ పిల్లల సేవలో ఉన్నారు. రెండేళ్ల క్రితం శింగనమలకు వచ్చిన ఆమె చిన్నారులను అక్కున చేర్చుకొని వారి మనసులో ఉన్న అవయవ లోపాన్ని మరిచిపోయేలా చేస్తున్నారు. గత రెండేళ్ల కాలంలో అనేక మంది చిన్నారులకు ఫిజియోథెరాపీ ద్వారా లోపంగా అవయవాలను కొంత మెరుగు పరిచినట్లు చిన్నారుల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. ఆమె సేవలను కొనియాడుతున్నారు. అవార్డు పొందడంపై స్థానిక విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. 'అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది మరింత బాధ్యత పెంచింది.' అని అక్కమ్మ పేర్కొన్నారు.



అవార్డు తీసుకుంటున్న ఐఈఆర్‌టీ అక్కమ్మ

చిరస్మరణీయం.. పురస్కారం

అమడగూరు, న్యూస్‌టుడే : కర్తవ్య నిర్వహణను అంకిత భావంతో నిర్వహించినప్పుడే సమాజంలో ఆ కర్తవ్యానికి గుర్తింపు లభిస్తుందనేందుకు నిదర్శనం.. అమడగూరు కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిణి శిరీషకు వరించిన రాష్ట్ర స్థాయి సావిత్రి బాయి పూలే పురస్కారం. ఎస్‌వోగా నాలుగేళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఆమె విద్యాలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఏటా పది పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఫలితంగా గతంలో విద్యాలయంలో 60 మంది విద్యార్థులు ఉంటే ప్రస్తుతం వారి సంఖ్య 200కు చేరింది. విద్యాలయం మైదానంలో పచ్చదనం అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. కిచెన్ గార్డెన్, ఆర్డీటీ సాయంతో కొబ్బరి మొక్కల సంరక్షణను విద్యార్థులకు అప్పగించారు. వృథా నీటితో ఆకుకూరలు, కూరగాయల పెంపకం చేపట్టి పండిన వాటిని విద్యార్థుల భోజనానికి వినియోగిస్తున్నారు. విద్యార్థులు సాంస్కృతిక, క్రీడా రంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తుండటంతో వారు పతకాలు సాధిస్తున్నారు. ఆమె అంకితభావంతో నిర్వహిస్తున్న విధులను గుర్తించిన ప్రభుత్వం పురస్కారానికి దరఖాస్తు చేసుకోనప్పటికీ ఆమెను ఎంపిక చేసి పురస్కారం అందజేసింది. 'సావిత్రిబాయిపూలే అవార్డు నా జీవితంలో చిరస్మరణీయంగా ఉండిపోతుంది. ప్రతిభకు తగిన గుర్తింపు లభించినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది. అవార్డు నాలో మరింత బాధ్యతను పెంచింది' అని ఎస్‌వో శిరీష 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.



ఎస్‌వో శిరీష

పురస్కారాల జీవ'రత్న'

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే : హిందూపురం పురపాలక ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్రం ఉపాధ్యాయినిగా విధుల్లో చేరిన జీవరత్న విధి నిర్వహణలో అంకితభావం, విద్యాభివృద్ధికి అందిస్తున్న సేవా నిరతికి నిలువుటద్దంగా నిలిచి పురస్కారాల జీవ 'రత్న'గా పేరుపొందారు. 1979లో ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్రం ఉపాధ్యాయినిగా విధుల్లో చేరిన ఆమె 2003లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా పురస్కారం అందుకొన్నారు. 2007లో ప్రధానోపాధ్యాయినిగా పదోన్నతి పొందారు. సాంఘిక శాస్త్రంలో వంద శాతం ఫలితాలు సాధించినందుకు అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా పురస్కారం, 2016లో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన హెల్త్‌కేర్ ఇనిస్టిట్యూట్ వారు భారత మహిళా శిరోమణి పురస్కారం అందించారు. 2017 సంవత్సరానికి సావిత్రిబాయి రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయిని పురస్కారం అందుకొన్నారు.



పురస్కారం అందుకొంటున్న జీవరత్న

ప్రయోజకులుగా తీర్చిదిద్దుతూ..

మిడుతూరు (పెద్దవడుగూరు), న్యూస్‌టుడే : ఉన్న వనరులను వినియోగించుకుని వివిధ వస్తువులను తయారు చేసి వాటి ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేరీతిలో విద్యా బోధన చేస్తున్న మిడుతూరు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయిని శైలజ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని పురస్కారం అందుకొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు పచ్చదనం, పరిసరాలు శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, స్వచ్ఛభారత్, దేశభక్తి భావాలు, వ్యక్తిత్వ వికాసం, వంటి అంశాలను తెలియజేస్తూ వారిని మంచి ప్రయోజకులుగా మారుస్తున్నారు. ఉపాధ్యాయిని శైలజ అంకితభావంతో విధులు నిర్వహిస్తుండటంతో ప్రభుత్వం ఆమె సేవను గుర్తించి సావిత్రిబాయిపూలే పురస్కారానికి ఎంపిక చేశారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ ఆమె పురస్కారాలు అందుకోవడం విశేషం. 'రాష్ట్ర స్థాయి అవార్డు నాకు మరింత బాధ్యత పెంచింది. విద్యార్థులకు మంచి విద్య అందించి వారి ఉన్నతికి కృషి చేయడమే నా సంకల్పం.' అని శైలజ 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.



శైలజకు అవార్డు అందజేత

పచ్చని చెట్టు.. మోడుతో జట్టు

నేటి చిత్రం



దారికి ఇరువైపులా ఉన్న చెట్లు భిన్నంగా ఉన్నాయి. ఒకటి పచ్చగా కళకళలాడుతుంటే.. మరోవైపు ఉన్న చెట్టు మోడుబారింది. సోమందేపల్లి మార్గంలో రహదారికి ఇరువైపులా పెనవేసుకున్నట్లుగా ఉన్న వేప చెట్లు ఒకటి పచ్చదనం పరచుకోగా... మరొకటి ఎండిపోయింది. పక్కపక్కనే ఉన్న చెట్లు ప్రకృతి తీరుతో ఇలా భిన్నంగా కనిపిస్తున్నాయి.

- ఈనాడు, హిందూపురం

కంది పంట అదిరింది గురూ..

❒ మామిడిలో అంతర పంటగా సాగు

❒ ఎకరాకు 20 బస్తాలకుపైగా దిగుబడి



కాయల బరువుతో నేలకొరిగిన మొక్క

మామిళ్లకుంట, పుట్టపర్తి, న్యూస్‌టుడే: వ్యవసాయం అంటే మక్కువ.. అందులోనూ వినూత్న ప్రయోగాలతో అధిక దిగుబడి సాధించాలని విశ్రాంత ఉద్యోగి కందిపై దృష్టి సారించారు. ఏదైనా పంటను సాగుచేసేముందు ఆలోచించి అడుగువేస్తే ప్రగతి సాధ్యమని నిరూపిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఏటా నష్టాల బారినపడి అప్పులు పాలు కాకుండా ఆధునిక పద్ధతుల వైపు దృష్టి సారించారు. మండల పరిధిలోని మామిళ్ళకుంట గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి ఎం.కేశప్ప రెండున్నర ఎకరాల మామిడిలో అంతర్‌పంటగా నూతన రకం వంగడాలతో కందిసాగు చేశాడు. తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా చౌదర్‌పల్లిలో బీఎస్‌ఎంఆర్ 736 రకం కంది సాగుచేసి రైతులు అధిక దిగుబడి సాధిస్తున్నారు. ఆ కందిని పరిశీలించి, వారి నుంచి మెలకువలను తెలుసుకున్నాడు. వారి వద్దే విత్తనాలు కొనుగోలు చేసి, నర్సరీలో విత్తనాలను మొక్కలను మొలకెత్తించి, 2.5 ఎకరాల్లో కంది మొక్కలను నాటించారు. సాగుకు ఎకరాకు రూ.18 వేలు ఖర్చు వచ్చింది. ఎకరాలకు 20 నుంచి 25 క్వింటాళ్లు వరకు దిగుబడి సాధించనున్నాడు. 15 రోజుల్లో కాయలు కోస్తారు. మొక్కల కింది భాగాన్ని అలాగే ఉంచుతారు. తిరిగి మొక్కలు పెంచితే రెండోసారి పంట చేతికి రానుంది. ఒకసారి సాగుచేస్తే రెండుసార్లు దిగుబడి వస్తుంది. ఈ కందిపంటను పలువురు రైతులు పరిశీలించి, సాగు విధానంలో మెలకువలను తెలుసుకుంటున్నారు.

అవగాహన కల్పించాలి



రైతుల్లో అవగాహన కల్పిస్తే, చాలా మంది కంది సాగుపై దృష్టి సారిస్తారు. తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడి సాధించవచ్చు, మిత్రుల సహకారంతో మహబూబ్‌నగర్ వెళ్లి, కంది సాగును పరిశీలించి, విత్తనాలు రైతుల నుంచే కేజీ రూ.200కి కొనుగోలు చేశా. విత్తనాలను నర్సరీలో మొక్కలుగా పెంచి, నాటించాను. సాగు చేసిన పంట రెండు సార్లు దిగుబడి వస్తుంది. ఎకరాకు 20 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుంది. కాయల బరువుకు మొక్కలు నేలకొరుగుతున్నాయి. ప్రభుత్వమే రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు చేయాలి.

- కేశప్ప

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంట?


● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.



బింబో & బబ్లూ



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు
- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


Thumb - థమ్
Subtle - సటల్

భలే భలే బొమ్మల పోటీ




ఏంటి నేస్తాలూ! బొమ్మలేయడం నేర్చేసుకున్నారా? మరింకేం పోటీలో పాల్గొనండి, బహుమతులు గెలుచుకోండి. వివరాలకు..
బాలభారతం
జనవరి సంచిక చూడండి
bb@ramojifoundation.org
Cell: 80085 51844

కవలలేవి? ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



దారి కనుక్కోండి!



సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We ______ with our (nose)
2. We ______ with our (eyes)
3. We ______ with our (ear)
4. We ______ with our (tongue)
5. We ______ with our (hands)

జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.రాయ్‌పూర్
కవలలు: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See
3.Listen 4.Taste 5.Touch

రూ. కోట్లలో ఆదాయం.. మెరుగుపడని సౌకర్యం

☛ అర్హత ఉన్నా స్థాయి పెరగని కసాపురం ఆలయం ☛ రూ.40 కోట్ల డిపాజిట్లు ఉన్నా వినియోగించలేని దైన్యం

ఆలయ నిధుల సమాచారం...

▼ ఆలయం	కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం
▼ సంవత్సర రాబడి	రూ. 11 కోట్లు
▼ ఆలయ నిర్వహణ ఖర్చు ఏడాదికి	రూ. 2.70 కోట్లు
▼ అర్చకుల సంఖ్య	20 మంది
▼ రెగ్యులర్ ఉద్యోగులు	30 మంది
▼ పొరుగుసేవల సిబ్బంది	64 మంది
▼ బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లు	రూ. 40 కోట్లు

కసాపురం (గుంతకల్లు), న్యూస్‌టుడే : తెలంగాణ, ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి పెద్దఎత్తున ఆదాయం లభిస్తున్నా భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచడంలో అధికారులు విఫలం అవుతున్నారు. కారణం పనులను చేపట్టడానికి ఆలయానికి చెందిన ఉపకమిషనర్ కనీసం రూ.10 లక్షలు ఖర్చుచేయడానికి అర్హత లేకపోవడమే. నిధులను ఖర్చు చేయాలంటే దేవదాయ శాఖ కమిషనర్ అనుమతిని పొందాల్సి ఉంది. ఈ అనుమతులను పొందడానికి రెండు, మూడేళ్ల సమయం పడుతోంది. అనుమతులు లభించకపోవడంతో ఆలయానికి మూడు దిక్కుల్లో నిర్మించిన గోపురాలకు అధికారులు గడచిన 15 ఏళ్లుగా కలశాలను ఏర్పాటు చేయలేదు. ఇదేవిధంగా వాణిజ్య సముదాయాలు, కోనేరు, మరుగుదొడ్లు, స్నానాల గదుల నిర్మాణ పనులు అమలుకు నోచుకోలేకపోతున్నాయి. ఉన్నతాధికారుల అనుమతుల కోసం ఆలయ అధికారులు సంవత్సరాల తరబడి నిరీక్షిస్తున్నారు. ఆలయానికి చెందిన నిధులు బ్యాంకుల్లో దాదాపు రూ.40 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో ఉన్నా వాటిని ఖర్చుచేయడానికి వీలులేకుండా ప్రభుత్వం ఆంక్షలు పెట్టింది,

స్థాయిని పెరగడానికి లభించిన అర్హత

ప్రస్తుతం డిప్యూటీ కమిషనర్ హోదా కలిగిన అధికారి పర్యవేక్షణలో ఆలయం కొనసాగుతోంది. ఆలయం ఆదాయం సంవత్సరానికి రూ.6 కోట్లు పైన ఉంటే ఆలయానికి జాయింట్ కమిషనర్‌ను నియమించాలన్నది ప్రభుత్వ నిబంధన. ప్రస్తుతం కసాపురం ఆలయం సంవత్సరం ఆదాయం రూ. 11 కోట్లకు చేరింది. జాయింట్ కమిషనర్‌ను నియమించాలని అధికారులు నాలుగేళ్ల కిందట ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అవి మూలనపడ్డాయి. వాటి అమలు విషయాన్ని ఇటు ట్రస్టుబోర్డు, అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఆలయానికి జాయింట్ కమిషనర్ నియమితులైతే భక్తులకు అవసరమైన సౌకర్యాలు మెరుగుపరచడానికి అవసరమైన నిధులను వెచ్చించడానికి ఉన్నతాధికారుల అనుమతి కోసం వేచిచూసే అవసరం ఉండదు. జాయింట్ కమిషనర్ ఎక్కువ మొత్తాన్ని ఖర్చు చేయడానికి వెసులుబాటు కలుగుతుంది. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఆలయ స్థాయి పెంపు కోసం కృషి

కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానిన ఉప కమిషనర్ స్థాయి నుంచి జాయింట్ కమిషనర్ స్థాయికి పెంచడానికి తాము కృషిచేస్తామని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని చెప్పారు. స్థాయి పెంపువల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అందువల్ల ఈ విషయంలో దేవదాయశాఖ అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆలయానికి జాయింట్ కమిషనర్‌ను నియమించేవిధంగా పట్టుబడతామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రముఖ దేవస్థానం అయిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ విషయంలో ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.



15 సంవత్సరాల నుంచి కలశాలకు నోచుకోని ఆలయ గోపురాల్లో ఒకటి



కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం

ప్రోత్సహించారు.. రోడ్డున పడేశారు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని కోరుతూ డాక్టర్ ఆఫ్ ఫార్మసీ (ఫార్మా-డి) విద్యార్థులు కలెక్టరేట్ ముందు చేపట్టిన దీక్షలు బుధవారం రెండోరోజుకు చేరుకున్నాయి. ఉదయం నోళ్లకు మాస్‌లు వేసుకొని ప్లకార్డులతో శిబిరం ముందు నిరసన చేపట్టారు. అనంతరం డాక్టర్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంత్ మాట్లాడుతూ, బోధన రుసుములు ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే చెల్లించి ప్రోత్సహించింది. తీరా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా వీధిన పడేయడం బాధాకరమన్నారు. ఎంసెట్ ర్యాంకుల ద్వారానే ఫార్మా-డి కోర్సులో సీట్లు వచ్చాయన్నారు. ఆ ప్రకారం ప్రభుత్వమే ఫీజు రాయితీ కల్పించిందన్నారు. ఆరేళ్ల కోర్సుకు ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.70 వేల చొప్పున ఫీజు రాయితీ కల్పించి, తెలుగు రాష్ట్రాల్లోనే రూ.1,600 కోట్లు ప్రభుత్వమే ఖర్చు పెట్టి.. ఆ తర్వాత పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆరేళ్లపాటు సమయం, శ్రమంతా వృథా అయిందన్నారు. నెలకు రూ.5-10 వేలకు ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేసే దుస్థితి వచ్చిందని వాపోయారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దయ చూపి ఉద్యోగావకాశాలు కల్పించాలని ఆయన కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో రఘునాథ్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. నాయకులు పవన్, భవానీ, మమత, వంశీ, రాజవర్ధన్, ఉష, లక్ష్మణ, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న రాచపాళెం



ఆటపాటలతో కళాకారుల చిందు

పల్లెల్లో నాటకాలు వెల్లివిరియాలి

❖ ఆచార్య రాచపాళం చంద్రశేఖరరెడ్డి ఆకాంక్ష ❖ సందడిగా బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: పల్లెపల్లెల్లో నాటక కళలు వెల్లివిరిసినప్పుడే ప్రజలు చైతన్యవంతులు అవుతారని కేంద్ర సాహితీ పురస్కార గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త రాచపాళెం చంద్రశేఖరరెడ్డి అన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో గత రెండురోజులుగా నిర్వహిస్తున్న బళ్లారి రాఘవ స్మారక రాష్ట్ర స్థాయి సాంస్కృతిక ఉత్సవాలు బుధవారం కూడా ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాయలసీమలో నీటికి, కూటికి, గుడ్డకు కరవైనా సాహిత్యానికి, కళలకు కొదవలేదన్నారు. కళాకారులు సమాజానికి మార్గదర్శకులు కావాలనీ, సమాజంలో విప్లవాత్మక మార్పులు రావాలంటే.. అది నాటకాలు, కళాకారులతోనే సాధ్యమన్నారు. కళలు ప్రజాసంస్కృతిని తెలియజేసేలా ఉండాలనీ.. మన సంస్కృతికి విఘాతం కల్పించేలా ఉండకూడదన్నారు. వాస్తవికతను చాటే విప్లవాత్మక నాటకాలు రావాలనీ, అవి మారుమూల పల్లెలకు వెళ్లాలని సూచించారు. నేటితరం సినిమాలు, టీవీ సీరియళ్లు సమాజ నాశనానికి దారితీస్తున్నాయని అన్నారు. నాటకాలను చూసి సినిమాలు సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. బళ్లారి రాఘవ నాటకాల్లో సుదీర్ఘ సంభాషణలు, చరమగీతాలు ఉండవన్నారు. సమాజంలోని అవినీతిని, కుళ్లును తన నాటకాల ద్వారా ఆయన ప్రశ్నించారన్నారు. మహిళా కళాకారులను ప్రోత్సహించి వారిని నాటకాలలో నటింపజేశారనీ.. తన భార్య, చెల్లిని కూడా నాటకాల వైపు నడిపించారన్నారు. ఈసందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారులు ప్రదర్శించిన థింసా, యూత్ డ్యాన్స్, గురజాడ నృత్యం... కళారూపాలు, ఎవడిది పోయింది, గారడి, రాజు వెడలె, డామిట్‌కథ అడ్డం తిరిగింది. . తదితర నాటికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రజానాట్యమండలి సభ్యులు, ప్రముఖులు రామకృష్ణారెడ్డి, ఓబయ్య, నల్లప్ప, నారాయణ, చంద్రశేఖరరెడ్డి, యమునమ్మ, సాహితీవేత్తలు అప్పిరెడ్డి హరినాథరెడ్డి, జెన్నే ఆనంద్, నానీల నాగేంద్ర, నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.



అలరించిన నృత్యాలు

ప్రజారోగ్యమే... ప్రభుత్వ లక్ష్యం

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. జన్మభూమి-మాఊరు ఐదో విడత సందర్భంగా బుధవారం సాయంత్రం జన్మభూమి సాంస్కృతిక కేంద్రంలో రెండోరోజు బుధవారం కృష్ణకళా మందిరంలో జిల్లా సాంస్కృతిక మండలి, విద్యాశాఖ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, ప్రజలంతా ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో ఆరోగ్యసేవా పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, గర్భిణి, బాలింత, శిశువులకు సురక్షిత ప్రయాణ సౌకర్యం, ఎన్టీఆర్ వైద్యసేవా వంటివి అమలు చేస్తున్నామన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా జిల్లాలో మొత్తం 86,531 మందికి రూ.23.87 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కళాజాత బృందం పాటలు, నృత్య ప్రదర్శనలతో ప్రజల్లో చైతన్యం తెచ్చింది. ఆరోగ్యం, విద్యపై సందేశాలు, చైతన్య గేయాలు, నృత్య ప్రదర్శనలతో విద్యార్థులు ఆహుతులను అలరింపజేశారు. జిల్లా విద్యాధికారి జనార్దనాచారి, అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మావతి, సాంస్కృతికశాఖ కోఆర్డినేటర్ మురళి, సమాచారశాఖ సూపర్‌వైజర్లు పుల్లయ్య, ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



అలరించిన అభినయం



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి



కళాకారుల నృత్య ప్రదర్శన

నిధులు విడుదల చేయాలి


ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

లక్ష్మీనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ఉపకార వేతనం, బోధన రుసుములకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, జాన్సన్‌బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ, జిల్లాలో వరుస కరవుల నేపథ్యంలో ఎక్కువ మంది ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనం, బోధన రుసుముపైనే ఆధారపడి చదువుతున్నారని గుర్తుచేశారు. జిల్లాలో 67,285 మంది బీసీ విద్యార్థులు ఈ ఏడాది ఉపకార వేతనం, బోధనా రుసుంల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో 47,752 మందికి ఉపకార వేతనాలు విడుదల చేశారనీ... మిగిలిన వారికి ఇవ్వనే లేదన్నారు. విద్యాసంవత్సరం ముగుస్తున్నా దరఖాస్తుదారులకు నిధులను విడుదల చేయకపోవటంతో ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంతోనే నిధుల మంజూరులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలను విడుదల చేయాలని కోరుతూ సూపరింటెండెంట్ నాగభూషణానికి వినతిపత్రం అందజేశారు. ప్రతినిధులు మనోహర్, నరసింహ, వినోద్, సమీర్, ఫయాజ్, నాగేంద్ర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడి' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ – సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00	కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	డీజే రిపీట్
01:15	స్టే.. పూలిష్ రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు రిపీట్
03:00	తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30	నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30	ఎక్స్‌ప్రెస్ రాజా
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	పోవే.. పోరా
09:00	పటాస్
09:30	టాప్స్
10:00	కిర్రాక్ కిడ్స్ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
- ★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, **ఉ.8.00, రా.9.00:** బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, **ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా** (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, **ఉ.9.30:** సూపర్ భీమ్ - గేమ్ షో, **ఉ.11.00: గోరుముద్దలు** - సగ్గుబియ్యం టిక్కీస్, **ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ** (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, **ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్"** - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, **మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా** (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, **మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్** - చెనా ఝూర్ గరం, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్)** - బెండకాయ మటన్ కర్రీ, **మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్** - మేతి బార్లీ సూప్, **మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి** (పార్టీ క్యూసైన్) - పార్టీ బిర్యానీ & పాలక్ ఈడ, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** వంకాయ బజ్జీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు** - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, **మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ** - మటన్ ఖీమ బఠానీ రైస్ & గోంగూర మటన్, **మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్"** - టమాటో అటుకులు, **మ.2.45, రా.10.30: కారాలు, పొడులు** - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి** - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటీ చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

GEMINI: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO: ఉదయం: 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, మధ్యాహ్నం:12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ రాత్రి: 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వరి పొలాల్లో ఎలుకల నిర్మూలన
2. వేరుశనగలో జిప్సం ఆవశ్యకత
3. పసుపు సాగులో ఇందూరు యువ రైతు ఆదర్శం

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

ETV ఆంధ్ర ప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. గుర్రపుడెక్కతో సేంద్రియ ఎరువు ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఐఐసిటి
2. ఆధునిక పద్ధతిలో బంతిసాగు
'ఆత్మ' చేయూతతో ప్రకాశం రైతులకు లాభాలు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

మిరపలో తెగుళ్ల నివారణ

వాణిజ్య పంటలలో ప్రధానమైనది మిరప. ఈ పంటను ఎక్కువగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాలో పండిస్తారు. నష్టమైనా, లాభమైనా ఏటా ఎంతో కొంత విస్తీర్ణంలో సాగు చేస్తారు. అలాంటి మిరపకు కొన్నేళ్లుగా చీడపీడలు అధికమయ్యాయి. పెట్టుబడి ఎక్కువగా పెట్టే ఈ పంట సాగులో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే నష్టాలు తప్పవు. ప్రస్తుతం మిరప పూత, పిందె, కాయ దశలో ఉంది. ఈ ఏడాది బొబ్బర తెగులు (వైరస్) సోకి చాలా మంది రైతులు నష్టపోయారు. మిరపలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను పిడుగురాళ్ల ఉద్యానశాఖ అధికారి మోహన్ వివరించారు.

పైముడత: తామర పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వల్ల ఆకులు పైకి ముడుచుకొని ఉంటాయి. దీని నివారణకు లీటరు నీటికి ట్రైజోఫాస్ 1.25 మి.లీ. లేదా పిప్రోనిల్ 2 మి.లీ. వేపనూనె 5 మి.లీ. జిగురు 1.5 మి.లీ. (గమ్)తోకలిపి పిచికారి చేయాలి.

కింది ముడత: ఇది నల్లి వల్ల వస్తుంది. నల్లి ఆశించిన ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనిపిస్తాయి. ఇంకా ముదిరితే ఆకు పసుపు రంగులోకి మారి పూత, పిందె రావటం తగ్గిపోయి, వచ్చినవి రాలిపోతాయి. దీని నివారణకు ఫాసలోన్ 3 మి.లీ. డైకోపాల్ 5 మి.లీ. లీటరు నీటికి చొప్పున పిచికారి చేయాలి. దీనికి వేపనూనె, జిగురు కలపాలి. పైముడత, కింది ముడత రెండూ ఉన్నట్లయితే పెగాసిస్ లీటరు నీటికి 2 గ్రా. చొప్పున పైరుపై చల్లుకుని బొబ్బర తెగులు ఆశించకుండా చూసుకోవచ్చు.


పైముడత తెగులు

పేనుబంక: చిన్న పురుగులు గుంపులు గుంపులుగా చేరి లేత కొమ్మలు, ఆకుల కాండంపై చేరి రసం పీల్చడం వల్ల నల్లగా మారి వైరస్‌ను వ్యాప్తి చెందిస్తాయి. దీని నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక పేనుబంక, తెల్లదోమను ముందుగానే గుర్తించి సస్యరక్షణ చర్యలు చేపట్టి, బొబ్బర తెగులు రాకుండా అరికట్టవచ్చు.

ఆకుమచ్చ: సర్కోస్పోర తెగులు వల్ల ఆకులపై గోధుమరంగు మచ్చలు ఏర్పడతాయి. నివారణకు బ్లైటాక్స్ 3 గ్రా. గానీ డైథేన్-ఎం-45 2.5 గ్రా./లీటరు నీటికి చొప్పున కలిపి, దానికి + స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

బూడిద తెగులు: బూడిద తెగులు సోకిన ఆకులపై తెలుపురంగులో బూడిదలా కనిపించే మచ్చలు ఏర్పడతాయి. తెగులు మరింత ఉధృతమైనప్పుడు ఆకులు పుసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. దీని వల్ల పూత, పిందె నిలబడకుండా రాలిపోతాయి. దీని నివారణకు కెరాథేన్ 1 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఎండు తెగులు భూమిలోని శిలీంధ్రం వల్ల వస్తుంది. దీని వల్ల మొక్కలు గుంపులు గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు కిలో ట్రైకోడర్మావిరిడీ శిలీంధ్రాన్ని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి పైరులో చల్లుకోవాలి. పంటకు నీటి తడులు అందించినప్పుడు ఈ శిలీంధ్రం వ్యాప్తి చెంది తెగులు పెరగకుండా ఆపుతుంది. అంతేగాక బైటాక్స్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి మొక్కలపై చల్లాలి.

పూత రావటానికి : పూత బాగా రావటానికి పొటాషియం నైట్రేట్ (13-0-45) 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అంతేగాక వచ్చిన పూత పిందెగా మారి రాలుతుంటే ప్లానోఫిక్స్ 4 మి.లీ., 5 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. సూక్ష్మపోషకాల లోపం తలెత్తినప్పుడు ఫార్ములా-4, 5 గ్రా. + బోరాన్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పైరుపై పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, మాచవరం (గుంటూరు జిల్లా)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి, నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్' ఏర్పాటుచేయాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి రబ్బర్‌మ్యాట్లను పరచాలి.. తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. పశువుల మల మూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

7న గుంతకల్లులో జిల్లా స్థాయి 5కె పరుగు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, ఆర్డీవో

హాజరుకానున్న మంత్రులు, జిల్లా అధికారులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు పట్టణంలో ఈనెల 7న జిల్లా స్థాయి 5కె పరుగును నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, ఆర్డీఓ మలోలా, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బాషా మోహిద్దీన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం వివిధ విభాగాల అధికారుల సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జన్మభూమి కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహిస్తున్న ఈ పరుగులో 10 వేల మందికి పైగా పాల్గొనేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. పరుగు తీయలేనివారు నడకలో పాల్గొనవచ్చని తెలిపారు. పరుగు, నడకలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేస్తామని చెప్పారు. పరుగులో పాల్గొనేవారికి బనియన్లను అందిస్తామని ప్రకటించారు. పరుగు రైల్వే క్రీడా మైదానంలో ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని వివరించారు. సమావేశంలో మున్సిపల్ అధ్యక్షురాలు అపర్ణ, ఉపాధ్యక్షుడు శ్రీనాథ్‌గౌడ్, కమిషనర్ సత్యనారాయణ, పట్టణ సి.ఐ. రాజా, ఎస్.ఐ. వెంకటప్రసాద్, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు జ్ఞానేశ్వర్, శ్రీనివాసులు, బసయ్య, ఫిజికల్ డైరెక్టర్లు నాగార్జున ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాసులు, తహసీల్దారు హరిప్రసాద్, ఎంఈవో కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో జనవరి 21న బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

బలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ నెల్లూరులో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : డి.ఎస్.ఆర్. కళ్యాణ మండపం, డోర్ నెం. 23-1219, శోధన్‌నగర్, ఆర్.టి.సి.బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

ప్రత్యేకతలివి.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియజేస్తే రూ. 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందజేయబడును.

పరిచయ వేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనే వారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేదీ: 11-01-2018.

మరిన్ని వివరాలకు సంప్రదించండి: ఈనాడు ఆఫీస్, 24-384ఎ, 2వ అంతస్తు, పి.ఎస్.ఆర్.ఎన్‌క్లేవ్, సరస్వతీ నగర్, నెల్లూరు. ఫోన్స్ : 88975 11778, 97046 71294, అనంతపురం : 80085 51134, కర్నూలు : 80085 51140, తిరుపతి : 91211 78837, కడప : 80085 51141, ఒంగోలు : 91211 78837.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Numbe-r :- 8008550212 కు పంపగలరు.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

www.eenadupellipandiri.net.



ఎమ్మెల్యే బీకే పార్థసారథిని అడ్డగించిన గ్రామస్థులు

ప్రజలు వచ్చినా.. 'పల్లె' కోసం నిరీక్షణ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని గోవిందపేటలో జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ఉదయం 11 గంటలకు హాజరు కావాల్సిన చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి మధ్యాహ్నం 2 గంటలకు వచ్చారు. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారులు 12.15 గంటల వరకు వేదికపైకి వెళ్లలేదు. మధ్యాహ్నం 12.30 కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం 2 గంటలకు వచ్చిన పల్లె చంద్రన్నకానుకలు, పింఛన్లు, రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉదయం 10 గంటలకే జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన వృద్ధులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నీటి సమస్యపై ఎమ్మెల్యే నిలదీత

చెరుకూరు(రొద్దం), న్యూస్‌టుడే: నీటి సమస్యను పరిష్కరించాలని పెనుకొండ ఎమ్మెల్యే బీకే పార్థసారథిని చెరుకూరు గ్రామస్థులు నిలదీశారు. బుధవారం గ్రామంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన్ను స్థానిక బీసీ కాలనీలో గ్రామస్థులు, మహిళలు ఖాళీ బిందెలతో అడ్డగించారు. ఏడాది నుంచి తాగునీటి సమస్యతో తీవ్ర అవస్థలు పడుతున్నా అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ధ్వజమెత్తారు. పంచాయతీ తాగునీటి పథకాలు ఉన్నా బీసీకాలనీకి మాత్రం నీరందడం లేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించకుండా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏం చేస్తున్నారంటూ ఎమ్మెల్యే వారిపై మండిపడ్డారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాల్సిన బాధ్యత సర్పంచిదేనని చెప్పారు.సర్పంచి గ్రా.నీ.స అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. రొద్దం ఎస్ఐ మునీర్ అహ్మద్ గ్రామస్థులతో చర్చించి, సంబంధిత అధికారులతో నీటి సమస్యను పరిష్కరిస్తామని నచ్చజెప్పి వారిని వెనక్కి పంపించారు.



అధికారులు కార్యక్రమాన్ని ప్రారంభించకపోవటంతో ఎదురుచూస్తున్న ప్రజలు



కాలమానిని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

న్యాయవాదుల సంక్షేమానికి చొరవ చూపాలి

మూడోరోడ్డు(అనంతపురం): న్యాయవాదుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని బార్ కౌన్సిల్ సభ్యులు రామిరెడ్డి అన్నారు. బీసీ న్యాయవాదుల సంఘం క్యాలెండర్‌ను బుధవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో రామిరెడ్డితోపాటు సీనియర్ న్యాయవాది గురుప్రసాద్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు వాల్మీకి గంగాధర్ మాట్లాడుతూ, తెలంగాణా ప్రభుత్వం న్యాయవాదుల అభివృద్ధి రూ.100 కోట్లు కేటాయించిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే తరహాలో నిధులు ఇవ్వాలని కోరారు. బీసీ న్యాయవాదుల సంక్షేమానికి పాటు పడాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనాలు ఇవ్వాలనీ.. అమరావతిలో న్యాయవాదులకు ఇళ్లు కేటాయించాలన్నారు. పీపీ రాజశేఖర్‌యాదవ్, న్యాయవాదులు నరసింహులు యాదవ్, రాజశేఖర్‌గౌడ్, పద్మనారాయణరెడ్డి, శశికళ, శ్రీకాంత్, భాస్కర్‌రాయుడు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎస్ఈ కార్యాలయం ఎదుట నిరసన

అనంతపురం (విద్యుత్తు), న్యూస్‌టుడే: ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో ఒప్పంద పద్ధతిన పని చేస్తున్న విద్యుత్తు కార్మికులు అందరినీ శాశ్వత ఉద్యోగులు గుర్తించాలని విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఐక్యవేదిక కన్వీనర్ రవికుమార్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు సమస్యల సాధనలో భాగంగా బుధవారం అనంతపురంలోని విద్యుత్తుశాఖ ఎస్ఈ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో విద్యుత్తు ఒప్పంద కార్మికులు నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ, కార్మికులు అందరినీ శాఖలో విలీనం చేసుకోవాలన్నారు. ప్రమాదాలకు గురై విద్యుత్తు కార్మికుడు ప్రాణం కోల్పోతే.. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు రంగాన్ని ప్రైవేట్ పరం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈ నెల 26లోపు సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే 27 నుంచి మెరుపు సమ్మె చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనం ఇంటి అద్దె, నిత్యావసరాలను కొనేందుకు సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను కూడా చదివించ లేకపోతున్నామని వాపోయారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఈ నారాయణనాయక్‌కు అందజేశారు. ప్రతినిధులు ఉపేంద్ర, సురేష్, రాజు, రాజగోపాల్, మహేష్, శ్రీకాంత్, చంద్ర, సూరి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎనిమిది పట్టణాల్లో 24,497 గృహాలు

పుట్టపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పేదల ఇళ్ల కల సాకారం కానుందని, త్వరలో ఇళ్ల నిర్మాణ పనులు చేపడతామని షాపూర్‌జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ సీనియర్ ఇంజినీరు బసప్ప తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలో అందరికీ ఇళ్ల పథకం కింద నిర్మాణాలు చేపట్టడానికి ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశీలించారు. స్థానిక సర్వేయర్లతో హద్దులు ఏర్పాటును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పట్టణాల్లో భూముల సరి హద్దులను గుర్తించి సంస్థకు అప్పగిస్తే ఫిబ్రవరి నుంచి ఇళ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ఏపీ టిడ్కో తమ సంస్థకు ఇళ్ల నిర్మాణ పనుల బాధ్యతలను అప్పగించిందన్నారు. జిల్లాలో హిందూపురం, తాడిపత్రి, ధర్మవరం, కదిరి, గుత్తి, కళ్యాణదుర్గం, పామిడి, పుట్టపర్తి పట్టణాల్లో 24,497 వరకు ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. అన్నిచోట్ల జీ+3 తరహాలో ఇళ్ల నిర్మాణాలు ఉంటాయని, మరుగునీటి వ్యవస్థ, పార్కులు, విద్యాలయం, రహదారులు, వ్యర్థాల నిర్వహణతో సంపద సృష్టి కేంద్రాలు, ఇతర్రా సౌకర్యాలు ఉండేలా ఇళ్ల నిర్మాణం ఉంటుందన్నారు. ఆ మేరకు సంస్థ ఏపీ టిడ్కోతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సర్వేలో పట్టణ ప్రణాళిక విభాగపు అధికారి వెంకటేశు, సర్వేయరు అంజినప్ప సిబ్బంది పాల్గొన్నారు.

సహాయ ఆచార్యుల పోస్టుల రోస్టర్‌కు ఆమోదం

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో సహాయ ఆచార్యుల పోస్టుల భర్తీకి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం వర్సిటీలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో వివాదాస్పదంగా మారిన రోస్టర్‌కు పాలకమండలి సభ్యులు ఆమోదం తెలిపారు. ఓవైపు కోర్టుల్లో వ్యాజ్యం నడుస్తుండగా మరోవైపు వర్సిటీ ఉన్నత యంత్రాంగం రోస్టర్‌కు పాలకమండలి ఆమోదం పొందడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈక్రమంలో గురువారం, శుక్రవారం లోపు ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది. ఉపకులపతి రాజగోపాల్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయినులకు రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే పురస్కారాలు అందజేసింది. బుధవారం విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నుంచి ఎంపికైన ఏడుగురు ఉపాధ్యాయినులు మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎస్పీడీ శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. హిందూపురం ఎంజీఎమ్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.జీవరత్న, బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విజయలక్ష్మి, పెద్దవడుగూరు మండలం మిడతూరు పాఠశాలకు చెందిన శిల్పి శైలజ, కేజీబీవీ అమడగూరుకు చెందిన శిరీష, కురుగుంట కేజీబీవీకి చెందిన ధూన్సీ, విజయవాణి, శింగనమల ఐటీఆర్‌సీ చెందిన అక్కమ్మ ఉన్నారు.



అవార్డు గ్రహీతలతో అధికారులు

నేటి నుంచి న్యూజిలాండ్‌తో క్రికెట్ పోటీలు

అనంతపురం క్రీడలు: ఆర్డీటీ ఆధ్వర్యంలో గురువారం నుంచి అండర్-14 ఆహ్వాన క్రికెట్ పోటీలు అనంత క్రీడాగ్రామంలో నిర్వహించనున్నారు. ఈ పోటీల కోసం న్యూజిలాండ్ దేశానికి చెందిన 15 ఏళ్లలోపు క్రికెటర్లు అనంత క్రీడాగ్రామానికి చేరుకున్నారు. బుధవారం వీరు సాధన చేశారు. ఈ నెల 11 వరకు జరిగే ఈ పోటీల్లో న్యూజిలాండ్, అనంతపురం జిల్లా జట్లు పాల్గొంటాయి. విదేశీ క్రికెటర్లతో ఆడటంతో సాంకేతికపరమైన కొత్త మెలకువలు నేర్చుకోవడానికి జిల్లా క్రీడాకారులకు అవకాశం ఉంటుంది. పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

✦ భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.

✦ 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.

✦ సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

✦ సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.

✦ డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి

జనరల్ స్టడీస్

చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.

✦ నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.

✦ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధి లోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.

✦ 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది.

కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

✦ అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.

✦ ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.

✦ వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.

✦ ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం,

ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.

సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్‌లాపిన్ అభిప్రాయపడ్డారు.

✦ డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

✦ 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.

✦ మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

ఏపీ టెట్

చరిత్ర

ప్రతిభ

- సుమారు 100 కోట్ల సంవత్సరాల కిందట భూమి ఏర్పడింది.
- భూమిపై ఆవిర్భవించిన తొలి జీవ పదార్థం లార్వా.
- ప్లాజిల్లేటాను ప్రాథమిక జీవరాశిగా పేర్కొంటారు.
- ఏప్స్ అనే తోకలేని కోతి నుంచి మానవుడు ఆవిర్భవించాడు.
- మానవుడు నివసించిన తొలి ఖండం ఆఫ్రికా. ఆఫ్రికాలోని ఆదిమానవుడిని ఆస్ట్రలో పిథికస్ అంటారు.

భారత్‌లో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం..?



రచయిత
బొత్స నాగరాజు
విషయ నిపుణులు

ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు ఆదిమానవుడు

- భారతదేశంలో నివసించిన ఆదిమానవుడిని రామా పిథికస్ అంటారు.
- ఐరోపాలో నివసించిన ఆదిమానవుడిని నియాండెర్తల్ నరుడు అంటారు.
- మొదటి మేధావి మానవుడిగా హోమో ఎరక్టస్‌ను పేర్కొంటారు.
- ఆధునిక మానవుడి శాస్త్రీయ నామం హోమో సెపియన్
- మానవుడి అభివృద్ధి మొత్తం 5 దశల్లో జరిగింది.
- ఆదిమానవుడి కాలాన్ని మూడు యుగాలుగా విభజించారు. అవి: 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం
- ప్రాచీన, మధ్య శిలాయుగాల్లో మానవుడు వేటను ప్రధాన వృత్తిగా చేసుకుని సంచార జీవితాన్ని గడిపేవాడు. ఈ యుగాల్లో మానవుడు ఆహార సేకరణ/ ఆహార అన్వేషణ దశలో ఉండేవాడు.
- ప్రాచీన శిలాయుగంలో మానవుడు పెద్ద పెద్ద బండరాళ్లను పెచ్చులుగా కొట్టి ఆయుధాలుగా ఉపయోగించేవాడు. వాటినే ఛేదకాలు, దరకాలు, చేతి గొడ్డళ్లు అనేవారు.
- మానవుడు చేతి గొడ్డలిని వాడిన కాలం ప్రాచీన శిలాయుగం.
- మధ్య శిలాయుగంలో అతిచిన్న రాళ్లను ఆయుధాలుగా ఉపయోగించాడు. కాబట్టి ఈ యుగాన్ని సూక్ష్మ శిలాయుగం అంటారు.
- సూక్ష్మ శిలాయుగంలో మానవుడు నిప్పును కనుక్కున్నాడు. జంతువులను మచ్చిక చేసుకున్నాడు.
- నవీన శిలాయుగంలో మానవుడు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకుని, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ యుగంలో రాతి గొడ్డలి, రాతి కొడవలి, రాతి పారలను ఆయుధాలుగా ఉపయోగించాడు.
- మధ్యప్రదేశ్‌లోని నంద్రా గ్రామంలో రాతి పనిముట్లు లభించాయి.
- జమ్మూ కశ్మీర్‌లో రాతితో చెక్కిన పరికరాలు లభించాయి.
- ఝార్ఖండ్‌లో పురాతన రాతి పనిముట్లు లభించాయి.
- తమిళనాడులోని గుడియం గుహల నుంచి సూక్ష్మరాతి పరికరాలను వెలికితీశారు.
- మహారాష్ట్రలోని నెవాస ప్రాంతంలో నవీన శిలాయుగపు పనిముట్లు లభించాయి.
- ఆదిమానవుడు ఉపయోగించిన రాతి గొడ్డలి ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కామకూర్‌లో లభించింది.
- కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలు, బేతంచెర్ల, బనగానపల్లి ప్రాంతాల్లో ఆదిమానవుడి ఆనవాళ్లను కనుక్కున్నారు.
- ఎముకలతో చేసిన పనిముట్లు కర్నూలు జిల్లాలోని ముచ్చట్ల చింతమానులో లభించాయి (ఇవి భారత ఉపఖండంలో ఇంకెక్కడా దొరకలేదు).
- ఆదిమానవుడు గుహల్లో చిత్రాలను గీసేవాడు.
- వై.ఎస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆదిమానవుడి పది రాతి చిత్రకళా స్థావరాలు లభించాయి.
- చింతకుంట రాతి చిత్రకళా స్థావరాల్లో మొత్తం 200 చిత్రాలున్నాయి. వీటిలో 10 తెలుపు రంగులో ఉండగా మిగిలినవి ఎరుపు రంగులో ఉన్నాయి.
- ఎరుపు రంగు చిత్రాల్లో ఒకే గుహలోని మూపురం ఉన్న ఎద్దు చిత్రం ప్రసిద్ధి చెందింది. ఈ గుహను స్థానికంగా ఎద్దుల, ఆవుల గుండు అని పిలుస్తారు.

ఆంధ్రదేశంలో ఉన్న ఇతర రాతి చిత్ర కళా స్థావరాలు

- బొల్లారం, కాలువబుగ్గ, కేతవరం, ఆథోని - కర్నూలు జిల్లా.
  - శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంబ ఖండ్రిగ - చిత్తూరు
  - నాయుడుపల్లె, సింగరాయకొండ - ప్రకాశం
  - వేల్పుమడుగు, భోగదవి తెనగల్ - అనంతపురం
  - చింతకుంట, దాపల్లి - కడప
  - కావలి, నందిపాడు - నెల్లూరు
  - వినుకొండ - గుంటూరు
- 12000 సంవత్సరాల నుంచి మానవులు వ్యవసాయం చేసి, పంటలు పండించడం ద్వారా ఆహారాన్ని పొందుతున్నారు.
- **భారతదేశంలో ఆదిమానవుల ప్రారంభ వ్యవసాయ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు**
  బెలూచిస్థాన్ - 9000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  కశ్మీర్ - 5000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  బిహార్ - 4000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 5000 సంవత్సరాల కిందటి బూడిద దిబ్బలు బయటపడ్డాయి.
- అనంతపురం జిల్లాలోని పాళ్యాయిలో బూడిద దిబ్బలు/ మసి దిబ్బలు వెలుగు చూశాయి.
- ఆదిమానవులు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవారు.
- మన రాష్ట్రంలో నేటికీ యానాదులు, చెంచులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.
- ఆదిమానవులు పురుషులు, స్త్రీలు, పిల్లలు అంతా కలిసి గుంపులు, గుంపులుగా వేటకు వెళ్లేవారు.
- వేట బాగా జరగాలని జంతువులు, వృక్షాలు, నదులు, పర్వతాలను పూజించేవారు.
- ఆదిమానవుడు తన ఆహార పదార్థాలను మట్టి పాత్రలు/ కుండల్లో దాచుకునేవాడు.
- చనిపోయిన వారికి రాక్షసగుళ్ల పేరుతో సమాధులు నిర్మించేవారు.

సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

- 2700 సంవత్సరాల కిందట ప్రజలు గంగా, యమునా పరీవాహక ప్రాంతాల్లో స్థిరపడ్డారు.
- సంస్కృత భాషలో జన అంటే తెగ, పదం అంటే స్థిరపడిన ప్రాంతం.
- మహా జనపదాల కాలంలో ఢిల్లీ, ఆత్రంజీఖేర, కౌశాంబి, పట్నా, అయోధ్య, రాజగిర్ లాంటి నగరాలు అభివృద్ధి చెందాయి. (రెండో నగరీకరణ)
- గమనిక: సింధు నాగరికత కాలాన్ని తొలి నగరీకరణగా పేర్కొంటారు.
- 16 మహాజనపదాల్లో 14 జనపదాలు రాచరిక వ్యవస్థను, 2 జనపదాలు గణతంత్రాలను కలిగి ఉండేవి.
- వజ్జి, మల్ల నాటి రెండు గణతంత్రాలు.
- ఎన్నికైన రాజ్యాధినేత ఉన్న రాజ్యాలను గణతంత్రాలుగా పేర్కొంటారు.
- భారతదేశంలో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం మగధ సామ్రాజ్యం.
- వజ్జి గణరాజ్యం మగధకు ఉత్తర దిక్కులో ఉండేది.
- మహిళలు, బానిసలు, సేవకులకు గణరాజ్య సభల్లో పాల్గొనే హక్కు లేదు.
- బుద్ధుడు, మహావీరుడు గణ రాజ్యాలకు చెందినవారే.
- **మగధ తొలి సామ్రాజ్యంగా ఆవిర్భవించడానికి దోహదపడిన అంశాలు:**
  - శక్తిమంతమైన రాజులు, వంశాల పాలన
  - ఇనుప గనులు విస్తారంగా ఉండటం
  - సారవంతమైన నదీ తీరప్రాంతాలు ఉండటం.
- మగధ రాజ్యం గంగానదికి రెండు వైపులా విస్తరించి ఉంది.
- మగధ దక్షిణ భాగంలో ఇనుప గనులు విస్తారంగా ఉన్నాయి.
- హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు, అజాతశత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- మహాపద్మనందుడి కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకూ విస్తరించింది.
- మహాజనపదాల కాలంలో భూయజమానులను గృహపతి/ గాహపతి అనేవారు.
- వ్యవసాయ కూలీలను భర్తుకా అని, బానిసలను దాసులు అని పిలిచేవారు.
- యుద్ధంలో ఓడిపోయిన సైనికులను దాసులుగా మార్చేవారు.
- రాజులు సిరిసంపదలతో ఉండటానికి పన్నులు అధికంగా వసూలు చేయడంతోపాటు నిత్యం ఇతర రాజ్యాలపై దండయాత్రలు చేసేవారు.
- పట్టణాల్లో ఉండే వృత్తిపనివారు ఒకరోజు రాజు పొలంలో ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పన్ను చెల్లించేవారు.
- రైతులు రాజుకు చెల్లించే భూమి శిస్తును 'భాగ' అనేవారు. ఇది పంటలో 1/6 వంతు.
- గొండుల గ్రామపెద్ద పట్టాను పోలి ఉండేవాడు.
- గ్రామంలో అధిక ధనవంతుడైన వ్యక్తిని గ్రామపెద్దగా నియమించేవారు.
- గ్రామపెద్ద పాలనా, న్యాయ, పోలీస్ విధులు నిర్వహించేవాడు.
- నాణేల ముద్రణ, ఉపయోగం మహాజనపదాల కాలంలోనే ప్రారంభమైంది.

మొదటి సామ్రాజ్యాలు

- మౌర్య వంశ, మౌర్య రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. గొప్పవాడు అశోకుడు.
- మౌర్యుల పాలనకు ఆధారాలు: అశోకుడి శాసనాలు, అర్థశాస్త్రం, ఇండికా.
- కౌటిల్యుడు సంస్కృత భాషలో రచించిన అర్థశాస్త్రం ఒక పాలనాశాస్త్రం.
- గ్రీకు రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో ఇండికా గ్రంథాన్ని గ్రీకుభాషలో రాశాడు.
- మౌర్యుల కాలంలో రాజ్యం నేటి అఫ్గనిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు విస్తరించింది.
- మౌర్యుల రాజధాని పాటలీపుత్రం.
- పాటలీపుత్రం, దాని చుట్టూ ఉన్న ప్రాంతం చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండేది.
- అధికారుల పనితీరును వేగుల ద్వారా రాజులు తెలుసుకునేవారు. దూతల ద్వారా రాజు తన సందేశాలను అధికారులకు పంపేవాడు.
- తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి, తోశాలి లాంటి ప్రాదేశిక రాజధానులను రాజకుమారులు పరిపాలించేవారు. వారిని గవర్నర్లు/ కుమారామాత్యులుగా పిలిచేవారు.
- మౌర్యుల కాలంలో సువర్ణగిరి బంగారు గనులకు ఎంతో ప్రసిద్ధి చెందింది.
- తక్షశిలలో విదేశీ వస్తువులు విరివిగా దొరికేవి.
- భారతదేశంలో తొలి శాసనాలు వేయించింది అశోకుడు. అతడి శాసనాలు ఎక్కువగా ప్రాకృత భాషలో, బ్రాహ్మీలిపిలో ఉన్నాయి.
- 'నేను చక్రవర్తి అయిన 8 సంవత్సరాలకు కళింగయుద్ధం (క్రీ.పూ. 261) చేశాను' అని అశోకుడు తన 13 వ శిలాశాసనంలో (ధౌళి/ జౌగాడ శాసనం) పేర్కొన్నాడు.
- కళింగ యుద్ధంలో లక్షమందికి పైగా మరణించడంతో అశోకుడు హృదయ పరివర్తన చెంది, యుద్ధాన్ని త్యజించాడు.
- ఉపగుప్తుడి సలహాతో అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు.
- ధమ్మ/ ధర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి ధర్మ మహామాత్రులు అనే ఉద్యోగులను నియమించాడు.
- ధమ్మ ప్రాకృత పదం కాగా ధర్మ అనేది సంస్కృత పదం.
- సిరియా, ఈజిప్ట్, గ్రీస్, శ్రీలంక దేశాల్లో ధర్మాన్ని ప్రచారం చేయడానికి రాయబారులను పంపాడు.
- మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలు కల్పించిన తొలి భారతీయ చక్రవర్తిగా అశోకుడు పేరొందాడు.
- మౌర్యులకు సామంతులుగా ఉన్న శాతవాహనులు దక్కన్‌లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.
- శాతవాహనుల రాజధాని ధాన్యకటకం (అమరావతి).
- గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠీ పుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి లాంటి రాజులు గొప్పవారు.
- అమరావతి, భట్టిప్రోలు, వడ్డమానుకొండ లాంటి ప్రాంతాల్లో బౌద్ధ ఆలయాలు, స్థూపాలను నిర్మించారు.
- రోమ్, బెంగాల్‌తో సముద్ర వ్యాపారం చేశారు.
- రోమన్ నాణేలు, రోమ్ శైలి కుండలు వీరి రాజ్య భాగాల్లో లభించాయి.
- పులోమావి పాలనాకాలం నాటి మ్యాకదోని శాసనం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో దొరికింది.
- పులోమావి 8 వ పాలనా సంవత్సరంలో మాకృదోని శాసనం వేశారు.
- పులోమావి మహాసేనాపతి స్కందనాగుని శాతవాహనహారంలో కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగ నాయకుడు సమ్మ ఒక చెరువును తవ్వించినట్లు మాకృదోని శాసనం పేర్కొంటోంది.
- వేపుర గ్రామాధిపతి - కుమారదత్త. కాంత తెగ నాయకుడు - సమ్మ
- శాతవాహనులను ఓడించి క్షాంతమూలుడు ఇక్ష్వాక రాజ్యాన్ని స్థాపించాడు.
- ఇక్ష్వాకుల రాజధాని విజయపురి (కృష్ణానది తీరం, నాగార్జున కొండ ప్రాంతం)
- వీరు రాముడి వంశానికి చెందినవారుగా చెప్పుకున్నారు.
- క్షాంతమూలుడు, వీరపురుషదత్తుడు లాంటి రాజులు అశ్వమేధ, రాజసూయ యాగాలు చేశారు.
- నాగార్జున కొండవద్ద అతిపెద్ద ఆరామం, స్థూపం నిర్మించారు. (స్థూపం, చైత్యం, విహారం ఈ మూడూ ఉన్న ప్రాంతాన్ని ఆరామం అంటారు.)

భారత ఉపఖండంలో కొన్ని ముఖ్యమైన సామ్రాజ్యాలు

కుషాణులు

- కుషాణులు రెండువేల సంవత్సరాలకు పూర్వమే చైనా ప్రాంతం నుంచి వలస వచ్చి అఫ్గనిస్థాన్ కేంద్రంగా తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- కుషాణుల్లో గొప్పవాడు కనిష్కుడు.
- కనిష్కుడు క్రీ.శ. 78 లో సింహాసనాన్ని అధిష్ఠించి, శక యుగాన్ని ప్రారంభించాడు.
- శక యుగాన్నే శాలివాహన శకం లేదా శతాబ్దంగా పేర్కొంటున్నారు.
- భారతదేశం శక క్యాలెండర్‌ను అనుసరిస్తోంది. శక యుగం సాధారణ యుగానికి 78 సంవత్సరాల తర్వాత ఉంటుంది.
- భారత్‌లో కుషాణుల కాలంలో ఇరాన్, చైనా, రోమ్ దేశాలతో వ్యాపారం బాగా జరిగేది.

గుప్తులు

- గుప్తులు బిహార్‌లోని పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- గుప్త వంశ మూలపురుషుడు శ్రీగుప్తుడు. (క్రీ.శ. 320 లో శ్రీగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు చెబుతారు)
- గుప్త రాజ్య స్థాపకుడు మొదటి చంద్రగుప్తుడు.
- గుప్త రాజుల్లో గొప్పవాడు రెండో చంద్రగుప్తుడు. ఇతడి బిరుదు విక్రమార్కుడు.
- రెండో చంద్రగుప్తుడి కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు.
- రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులు ఉండేవారు. నవరత్నాల్లో కాళిదాసు గొప్పకవి.
- **ముఖ్యమైన గుప్తరాజులు:** మొదటి చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండో చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కంధగుప్తుడు.

సాగు ఆగింది.. వలస సాగింది



సీటున్నా.. చోటులేదు: కిందనే పడుకున్న చిన్నారులు



కుటుంబ సమేతంగా.. వలసబాట

వరస కరువుతో అల్లాడిన రాయలసీమ జిల్లాల్లో ప్రస్తుతం కృష్ణా జలాలు పుష్కలంగా వస్తుండటంతో వలస వెళ్లిన కూలీలు ఆయా గ్రామాలకు వచ్చి పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంటలు చేతికి అందటంతో మళ్లీ బెంగళూరుకు పయనమయ్యారు. అక్కడ పనులకు అలవాటు పడిన వారు పిల్లాపాపలతో.. కుటుంబ సమేతంగా స్వగ్రామాల నుంచి కర్ణాటకకు తరలి వెళ్తున్నారు. కర్నూలు జిల్లా ఆదోని, పత్తికొండ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో కూలీలు అక్కడికి చేరుతుంటారు. ఒక్క ఆదోని నుంచే బెంగళూరుకు ప్రతి రోజు 8 బస్సులు వెళ్తాయి. సీట్లన్నీ వారే రిజర్వేషన్ చేసుకుని వెళ్తుంటారు. అనంతపురం బస్టాండులో అర్ధరాత్రి ఆ బస్సులో కనిపించిన దృశ్యాలివీ..

చిత్రాలు: ఈనాడు, అనంతపురం





పిల్లలకు ఊయల.. భవిష్యత్తు ఊగిస

ఎక్కడి వారు అక్కడే..

ఫిబ్రవరి నుంచి కియాలో నియామకాలు

పెనుకొండ పట్టణం, న్యూస్‌టుడే: 2018 ఫిబ్రవరి నుంచి కియా పరిశ్రమలో ఉద్యోగ నియామకానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వీరపాండియన్ పేర్కొన్నారు. బుధవారం పెనుకొండ మండలంలోని ఎర్రమంచిలో కియా ప్రాజెక్టు సైట్ కార్యాలయంలో కియా పరిశ్రమ ఎండి షిమ్, ఇతర కొరియన్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కియాలో ఉద్యోగాల ప్రక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఉద్యోగ కల్పన కోసం అవసరమైన సాంకేతిక విద్యార్హతలు, పరీక్షల ప్రక్రియ, తదితర అంశాలపై కియా ఎండి షిమ్‌తో చర్చించినట్లు చెప్పారు. నియామకాలకు సంబంధించిన వివరాలను కొరియన్ వెబ్‌సైట్, మన ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచుతామని పేర్కొన్నారు. ఫిబ్రవరి నుంచి జూన్ వరకు అనుభవం ఉన్నవారికి, జులై నుంచి వచ్చే ఏడాది మేనెల వరకు సెమీస్కిల్డ్, అన్‌స్కిల్డ్ యువతను ఉద్యోగాల్లో తీసుకొనే ప్రక్రియ చేపడతారన్నారు. జనవరి 29వ తేదీ నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు సామాజిక సేవలో భాగంగా 80మంది కొరియన్ విద్యార్థులు హ్యాపీమూవ్ పేరుతో పెనుకొండ మండలం చుట్టుపక్కల ప్రాంతాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. పెనుకొండ సమీపంలోని వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలకు మౌలిక వసతులకు సంబంధించిన అంశాలను గుర్తించాలని పెనుకొండ ఆర్డీవో రామమూర్తిని ఆదేశించారు. కియా పరిశ్రమకు సంబంధించిన 18 అనుబంధ సంస్థలు వస్తాయని, త్వరలోనే నాలుగు సంస్థలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ వెంకటేష్, కియా కంపెనీ వైస్‌ప్రెసిడెంట్ జిమ్, ఇంజినీరింగ్ హెడ్ కిన్, లీగల్‌అడ్వయిజర్ లీ, పరిశ్రమల శాఖ జీఎం సుదర్శన్‌బాబు, ఏపీఐఐసీ జెడ్ఎం నాగేశ్వరరావు, కియా మానిటరింగ్ జెడ్ఎం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



కియా ఎండి, కొరియా ప్రతినిధులతో చర్చిస్తున్న కలెక్టర్

ఆంధ్ర అండర్-14 జట్టుకు ఎంపిక

అర్జున్‌కు సారథ్య బాధ్యతలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కేరళలో నిర్వహించనున్న అంతర్ రాష్ట్ర అండర్-14 క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఆంధ్ర జట్టుకు జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆంధ్ర క్రికెట్ సంఘం నుంచి సమాచారం వెలువడింది. అంతర్ జిల్లా పోటీల్లో విశేషంగా రాణించిన అర్జున్ తెందూల్కర్, మల్లికార్జున ఆంధ్ర జట్టుకు ఎంపికయ్యారు. బ్యాటింగ్‌లో చక్కటి ప్రతిభతో ఆకట్టుకుంటున్న తెందూల్కర్ వరుసగా రెండోసారి ఎంపికయ్యాడు. రాప్తాడుకు చెందిన మల్లికార్జున అంతర్ జిల్లా పోటీల్లో 28 వికెట్లు తీశాడు. వీరి నైపుణ్యాన్ని గుర్తించిన సెలెక్టర్లు ఆంధ్ర జట్టుకు ఎంపిక చేశారు. వీరి ఎంపికపై జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు మాంచో ఫెర్రర్, కార్యదర్శి షాబుద్దీన్, ఇతర సభ్యులు హర్షం ప్రకటించారు. అంతర్ రాష్ట్ర పోటీల్లో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.



అర్జున్‌తెందూల్కర్

D.Ed 2015-17 బ్యాచ్ వారికోసం అతి తక్కువ ఫీజుతో ప్రత్యేక బ్యాచ్‌లు ప్రారంభం
TET స్పెషల్ బ్యాచ్ Paper-I & II 4th Jan -29th Jan (25 Days) అడ్మిషన్ రిజర్వ్ చేసుకోండి
ATP: నేడు 9 am కు : సైకాలజీ: పూర్ణచందర్ గారిచే క్లాసులు
KNL : నేడు 9 am కు : తెలుగు: వెంకటరావ్ గారిచే క్లాసులు
ప్రజ్ఞ అనంతపురం: 8886777020 కర్నూలు : 8341672673 TET+DSC అడ్మిషన్లు కూడా జరుగుచున్నవి
TET స్టడీమెటీరియల్ లభించును | హాస్టల్ వసతి కలదు

TET - ఇంగ్లీష్ & మ్యాథ్స్
స్టేట్ లెజెండ్ ఫ్యాకల్టీ ఇలియాజ్ చే జనవరి 4 నుండి ఇంగ్లీష్ క్లాసులు, స్టేట్ ఫేం ఫ్యాకల్టీ చైతన్య, శివుడు, రవి గార్ల కాంబినేషన్‌లో జనవరి 4 నుండి మ్యాథ్స్ క్లాసులు
శ్రీ సాయిగంగ RF రోడ్, శివ్‌సాయి హోండా షోరూం ఎదురుగా, అనంతపురం 8341394930

TET ప్రారంభం
నేడే తరగతులు ప్రారంభం
విద్యార్థినుల కొరకు ప్రత్యేక హాస్టల్
మాకు ఎక్కడా బ్రాంచీలు లేవు
కర్నూలు ప్రతిభ 94402 55167 89851 25425

TET+DSC 4-1-18 కొత్త బ్యాచ్ ప్రారంభం @ 8 AM
సైకాలజీ: నాగేశ్వరరావు, ఇంగ్లీష్: సుధీర్, RK, మ్యాథ్స్: తేజేశ్వరరెడ్డి, సైన్స్: నరసింహారెడ్డి
సైకాలజీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, మెథడ్స్ సబ్జెక్టులకు మరియు ఆన్‌లైన్ పరీక్షలకు ప్రత్యేక బ్యాచ్‌లు కలవు. హాస్టల్ వసతి కలదు.
తేజ J.C. దివాకర్‌రెడ్డి బిల్డింగ్, ఆదిమూర్తినగర్, అనంతపురము. 99485 67527, 94908 59421

TET+DSC(SGT)
DSC-2014 లో 83/106 పోస్టులు సాధించిన సంస్థ
సైకాలజి: బ్రహ్మ సార్, ఇంగ్లీష్: ఇలియాజ్, మ్యాథ్స్: శివుడు, చైతన్య
కొత్త బ్యాచ్‌కు ఈ రోజు నుండి క్లాసులు ప్రారంభం
శ్రీ సాయిగంగ RF రోడ్, శివ్‌సాయి హోండా షోరూం ఎదురుగా, అనంతపురం 8341394930

అక్రమకట్టడాలు, లేఅవుట్లపై కొరడా!

కలెక్టర్ ఆదేశాలతో చర్యలకు రంగం సిద్ధం

పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండతోపాటు, మండలంలోని గ్రామాల్లో అహుడా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమకట్టడాలపై, లేఅవుట్లపై చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీరపాండియన్ అధికారులను ఆదేశించారు. అక్రమకట్టడాలను, లేఅవుట్లను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం 'ఈనాడు'లో 'తొలగిస్తే.. తెగిస్తాం' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించి డీపీవో సుధాకర్‌రెడ్డికి, అహుడా అధికారి మోహన్‌కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో డీపీవో, అహుడా అధికారి, డీఎల్‌పీవో, పలువురు పంచాయతీ కార్యదర్శులు మండలంలోని గుట్టూరు నుంచి హరిపురం వరకు జాతీయరహదారి పక్కన నిర్మిస్తున్న పలు భనాలను పరిశీలించారు. పెనుకొండలో మడకశిరరోడ్డు పక్కన ఉన్న 693-1 సర్వేనెంబరులోని అక్రమలే అవుట్‌ను, తదితర వాటిని పరిశీలించి వాటి గురించి స్థానిక అధికారులతో తెలుసుకొన్నారు. డీపీవో మాట్లాడుతూ పంచాయతీ, అహుడా అనుమతులు లేకుండా వేసిన అక్రమ లేఅవుట్లలోని రాళ్లను తొలగించి, బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్రమలేఅవుట్లలోని ప్లాట్లు రిజిస్ట్రేషన్లు కాకుండా సంబంధిత శాఖాధికారులకు నోటీసులు వెళ్లేలా చూస్తామన్నారు. పెనుకొండలో అహుడా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్థుల భవనాలకు లీగల్‌నోటీసులు అందజేసి, నిర్మాణపనులు నిలిపివేయించాలని ఆదేశించారు. మండలంలోని పెనుకొండ, గుట్టూరు, ఎర్రమంచి, వెంకటగిరిపాళ్యం, దుద్దేబండ గ్రామపంచాయతీల్లో అరునెలల్లో ఎన్ని గృహనిర్మాణాలకు, వ్యాపారసముదాయ భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వివరాలను కార్యదర్శులు అందజేయాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై కార్యదర్శులతో చర్చించి వెళ్లారు. డీఎల్‌పీవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ సుమనజయంతి, పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనారాయణ, పలు పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



అక్రమ లేఅవుట్‌ను పరిశీలిస్తున్న డీపీవో సుధాకర్‌రెడ్డి, అహుడా అధికారి మోహన్‌కుమార్, తదితరులు

"2014-DSC లో 614 మందిని ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన సంస్థ"
TET+DSC క్రొత్త బ్యాచ్‌లకు అడ్మిషన్స్ జరుగుచున్నవి
సైకాలజి లెజెండ్ : శ్రీ జి.యస్.రెడ్డి, మెథడ్స్ : అవనిగడ్డ శ్రీ సత్యానందరెడ్డి
ఇంగ్లీషు: శ్రీ సురేష్‌కుమార్, సైన్స్ : శ్రీ రాఘవేంద్ర, తెలుగు : శ్రీ గణేష్, సత్యనారాయణ, మ్యాథ్స్ : శ్రీ కైలాష్, శ్రీ రాజశేఖర్, శ్రీ విశ్వనాథ్
"100 కంప్యూటర్లతో ఆన్‌లైన్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్న సంస్థ"
కుటికాలేజ్ 9573437574 రాజు రోడ్,అనంతపురం గర్ల్స్ రెసిడెన్సీ బ్యాచ్: 2nd క్రాస్ అశోక్ నగర్ 08554-223304
TET: GRAND TEST FOR ALL BATCHES ON 07-01-18 AT 7AM TO 9-30 AM

నారాయణ TET+DSC
సైకాలజీ - నాగేశ్వరరావు, ఇంగ్లీష్- సుధీర్ లచే
TET స్పెషల్ బ్యాచ్ నేడే ప్రారంభం @ 9AM
స్థలం: డి-మార్ట్ ఎదురుగా, అన్నమయ్యసర్కిల్, తిరుపతి
ఆఫీస్: మున్సిపల్ ఆఫీస్, మీ-సేవా ఎదురుగా, తిరుపతి
7329044803, 7097084505

తేజ TET DSC PAPER I &II SGT/SA (ALL)
క్లాసులు వింటేనే ఉద్యోగం వచ్చే విధంగా బోధించే స్టేట్ లెజెండ్ ఫ్యాకల్టీ & పుస్తక రచయితలు
సైకాలజీ: నాగేశ్వరరావు (Yes & Yes Author)
ఇంగ్లీష్: శ్రీ సుధీర్ (Hyd), R.K. (SKL)
మ్యాథ్స్: తేజేశ్వరరెడ్డి (షార్ట్‌కట్ స్పెషలిస్ట్)
మెథడ్స్: జితేందర్‌రెడ్డి (Hyd), AVS (GNTR), మారుతి (KNL), హనుమంతు (VZM)
శ్రీ నాగేశ్వరరావు సైకాలజీ లెజెండ్
1
శ్రీ తేజేశ్వరరెడ్డి, డైరెక్టర్ మ్యాథ్స్ షార్ట్‌కట్ స్పెషలిస్ట్
4-1-2018 కొత్త బ్యాచ్ ప్రారంభం @ 8-00 AM
రాష్ట్రంలో TET - DSCకి ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తున్న సంస్థ
హాస్టల్ వసతికలదు
UTTEJ తేజ అనంతలో వేలాది మందిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన సంస్థ
J.C దివాకర్‌రెడ్డి బిల్డింగ్, ఆదిమూర్తినగర్, అనంతపురము. 99485 67527, 94908 59421.

భారత జట్టులో స్థానం సాధించాలి



హాకీ జట్టును అభినందిస్తున్న విశాలఫెర్రర్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్ర బి-డివిజన్ హాకీ లీగ్ పోటీల్లో విజేతగా నిలిచి సగర్వంగా తిరిగొచ్చిన ఆర్డీటీ అకాడమీ జట్టును పలువురు అభినందించారు. అనంత క్రీడాగ్రామంలో బుధవారం అభినందన సభ ఏర్పాటు చేసి క్రీడాకారులకు నగదు బహుమతులు అందజేశారు. ఇటీవల బెంగళూరులో జరిగిన కర్ణాటక లీగ్‌లో ఆర్డీటీ అకాడమీ జట్టు అసాధారణ ప్రతిభతో ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే సి-డివిజన్ పోటీల్లో మరో జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ రెండు జట్లను ఆర్డీటీ డైరెక్టర్లు విశాల ఫెర్రర్, నిర్మల్‌కుమార్, సప్తగిరి కర్పూర పరిశ్రమ ఎండీ హనీఫ్, జిల్లా హాకీ సంఘం కార్యదర్శి విజయబాబు అభినందించారు. వారు మాట్లాడుతూ, మన జాతీయ క్రీడ హాకీలో అంతర్జాతీయ పోటీలకు ప్రాతినిథ్యం వహించాలని పిలుపునిచ్చారు. ఆటల్లో నైపుణ్యం చాటిన ఆటగాళ్లకు ఆర్డీటీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనంతరం క్రీడాకారులను అభినందించారు.

తెలుసా... మనసా... ఇది ఏనాటి అనుబంధమో...
మీ ఆత్మీయులకు, మిత్రులకు, బంధువులకు ఈనాడు ద్వారా
వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అందించండి.
వారితో ఆనాటి మధుర క్షణాలను పంచుకోండి.


వివరాలకు మీ దగ్గరలోని ఈనాడు కార్యాలయంలోగాని, ఈనాడు ఏజెంటును గాని సంప్రదించండి.
వివరాలకు :
Anantapur : 9989997628 8008709788 8008111285
Hindupur : 8008001642 9000766043
Size: 6.2 W x 4 H
నమూనా ప్రకటన:-
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును